TIMES OF VARTHA (27-03-24)fF_times of varha main (13-2).qxd 3/27/2024 5:04 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 27 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 262 | పేజీలు 08 | వెల : 6/-

ఆలేరును రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

- ఆధునిక రాజకీయాలలో ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య కొత్తవరవడి
- లక్ష్యసాధన కోసం కష్టపడే నాయకుడే ప్రజల మన్ననలు పొందుతాడు
- బీర్ల ఐలయ్య ప్రజాపాలనలో వంద రోజులు..100 కోట్ల నిధులతో 118 గ్రామాలలో అభివృద్ధి పనులు
- బీసీ బిడ్డను ఆశీర్వదించారు..
- నాగరంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన
- 'ఆలేరు'ను రోల్ మోడల్గా తీర్చిదిద్దుతా
- ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

8లో..

ఎన్నికలకు సిద్ధం

5లో..

- పూర్తయిన బిఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక
- ప్రజామోదం పొందిన సామాజికతూకం
- రాష్ట్రవ్యాప్తంగా అభినేత పర్యటన
- ఊరూరా ప్రచారంలో ముఖ్యనేతలు
- రేసులో గెలుపు గుర్రాలు
- పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయ ఢంకా..

అక్రమార్జనకు తెరలేపిన తొర్రూరు ఎక్సైజ్ అధికారి...?

- సీజ్ చేసిన మద్యాన్ని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న వైనం!
- తొర్రూరు ఎక్సైజ్ అధికారికి పలుమార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో పలు అనుమానాలు!
- సీజ్ చేసిన మద్యాన్ని అమ్ముకోవడంలో చూపించిన శ్రద్ధ గుడుంబా, బెల్టు షాపులను అరికట్టడంలో లేదేం...?
- గుడుంబా, బెల్ట్ షాపులను అరికట్టాలని మహిళల వేడుకోలు

6లో..

కమలం చెంతకు చేరే మొదటి వ్యక్తి రేవంతే..

- జీవితాంతం కాంగ్రెస్‌లో ఉంటానని ఆయన అనటం లేదు
- ఢిల్లీకి రూ.2,500 కోట్లు పంపిన ఘనుడాయన : 'సికింద్రాబాద్' సమీక్షా సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : తెలంగాణలో బీజేపీని నిలువరించే శక్తి, సత్తా కాంగ్రెస్‌కు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీజేపీలో చేరే మొదటి వ్యక్తి ముఖ్యమంత్రి రేవంతేననీ, ఆయన తన జీవితాంతం కాంగ్రెస్‌లో ఉంటానంటూ చెప్పటం లేదని వ్యాఖ్యానించారు. బీజేపీలో ఆయన చేరికపై వస్తున్న విమర్శలను రేవంత్ ఖండించటం లేదని గుర్తు చేశారు. 'జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్న జేబుదొంగ రేవంత్ భవనాలకు అనుమతుల పేరిట వసూలు చేసిన రూ.2,500 కోట్లను ఢిల్లీకి సామం తరాజులా పంపారు' అంటూ ఘాటుగా విమర్శలు గుప్పించారు. త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 40 సీట్లు కూడా దాటబోవంటూ కేటీఆర్ ఈ సందర్భంగా విమర్శించారు. బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంటు సన్నాహక సమావేశాన్ని మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించారు. ఆ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తో పాటు సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ కార్య క్రమానికి హాజరయ్యారు. త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్న మేయర్ గద్వాల విజయలక్ష్మి, సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ (మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కుమారుడు) ఈ సమావేశానికి హాజరు కాలేదు. మాజీ మంత్రి తలసాని కూడా మీటింగు మధ్యలోనే వెళ్లిపోవటం గమనార్హం. సభకు అధ్యక్షత వహించిన మాగంటి గోపీనాథ్,

మిగతా 8లో..

కడిగిన ముత్యంలా బయటకు వస్తా : కవిత

- తీహార్ జైల్‌కు కవిత
- 14 రోజులు జ్యూడిషియల్ కస్టడీ
- ఏప్రిల్ 1న కవిత బెయిల్‌పై విచారణ
- ఢిల్లీ మద్యం కుంభకోణం నిందితులు బీజేపీలో చేరారు : కవిత

న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కాం మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితను తీహార్ జైలు తరలించారు. సీబీఐ స్పెషల్ కోర్టు 14 రోజులు జ్యూడిషియల్ కస్టడీ విధించింది. ఏప్రిల్ 9 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మంగళవారం ఉదయం 10 గంటలకు ఈడీ కస్టడీలో ఉన్న కవితకు రోజువారి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గతంలో ఇచ్చిన 10 రోజుల కస్టడీ ముగియడంతో ఆమెను ఈడీ అధికారులు రౌస్ అవెన్యూలోని సీబీఐ స్పెషల్ కోర్టు ముందు హాజరుపరిచారు. ఈడీ తరపు న్యాయవాది జోసెబ్ హుస్సేన్, కవిత తరపు న్యాయవాది విక్రమ్ చౌదరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వాదనలు కొనసాగించారు. తొలుత ఈడీ తరపు వాదనలు కొనసాగిస్తూ కవితను 14 రోజులు జ్యూడిషియల్ కస్టడీకి పంపాలని కోరారు. కవిత కేసు దర్యాప్తునకు సహకరించడం లేదని కోర్టుకు నివేదించారు. అలాగే కేసు దర్యాప్తు పురోగతిలో ఉందని, ఈ కేసులో పలువురిని ఇంకా ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. ఈ వాదనలపై కవిత తరపు న్యాయవాదులు విక్రమ్ చౌదరి, రానా అభ్యంతరం వ్యక్తం చేశారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశామని, ఈ విషయంలో ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఉన్నాయని చెప్పారు. పీఎంఎల్ఎ చట్టంలోని సెక్షన్ 19(2) ప్రకారం నమోదు చేసిన కవిత స్టేట్మెంట్స్‌ను ప్రిజర్వ్ చేయాలని కోరారు. ఈ వాదనలపై జోక్యం చేసుకున్న ఈడీ తరపు న్యాయవాది కవిత బెయిల్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు కొంత సమయం కోరారు. మరోసారి విక్రమ్ చౌదరి వాదనలు కొనసాగిస్తూ కవిత 16 ఏండ్ల కొడుకుకు 11వ తరగతి పరీక్షల షెడ్యూల్ రిలీజైందని కోర్టుకు నివేదించారు. మంగళవారం నుంచే ఈ పరీక్షలు జరుగుతోన్న నేపథ్యంలో ఈ నెల 26 నుంచి ఏప్రిల్ 16 వరకు కవితకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరారు. కాగా, దాదాపు 12 ఇరువైపు వాదనలు ముగుస్తున్నట్లు పేర్కొన్న స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా కవిత జ్యూడిషియల్ కస్టడీ, బెయిల్, మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై తీర్పును అరగంటకు రిజర్వ్ చేశారు. దీంతో కోర్టు హాల్‌లోనే కుటుంబ సభ్యులను కలిసేందుకు అనుమతించాలని, ఆమె తరపు న్యాయవాది విజ్ఞప్తి చేయడంతో న్యాయమూర్తి అనుమతించారు. ఈ సందర్భంగా భర్త అనిల్, కుటుంబ సభ్యులు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఇతర పార్టీ నేతలు ఆమెతో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఒంటిగంటకు వెలువరించిన తీర్పులో కవితకు 14 రోజులు జ్యూడిషియల్ కస్టడీ విధిస్తున్నట్టు న్యాయమూర్తి కావేరి బవేజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏప్రిల్ 9న ఉదయం తిరిగి కోర్టు ముందు కవితను ప్రొడ్యూస్ చేయాలని స్పష్టం చేశారు. అలాగే కవిత పెట్టుకున్న మధ్యంతర బెయిల్‌పై ఏప్రిల్ 1 మధ్యాహ్నం 2 గంటలకు విచారణ చేపడతామని వెల్లడించారు. అనంతరం పోలీసులు ఆమెను తీహార్ జైల్ కు తరలించారు.

పోలీస్ వ్యాన్‌లో తీహార్ జైల్‌కు కవిత

కోర్టు 14 రోజులు కస్టడీ

మిగతా 8లో..

తుక్కుగూడ నుంచి శంఖారావం పూరిస్తాం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తుక్కుగూడలో ఏప్రిల్ 6 లేక 7న కాంగ్రెస్ జాతీయస్థాయి సభ
- జాతీయ స్థాయిలో గ్యారంటీల ప్రకటన
- లోక్ సభ ఎన్నికలు 100 రోజుల పాలనకు రెఫరెండం
- ఏం చూసి మోడీకి ఓటేయాలి?
- పదేండ్లుగా రాష్ట్రానికి చేసిందేమి లేదు
- ఆర్ఆర్ఆర్ అడ్డుకుంటున్నారు
- మూసీ రివర్ ఫ్రంట్ నిధులివ్వలేదు :
- చేవెళ్ల నియోజకవర్గ సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ ఆగ్రహం
- నేడు ఢిల్లీకి సీఎం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : తుక్కుగూడ నుంచి దేశ రాజకీయాలకు శంఖారావం పూరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతల సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు. తుక్కుగూడలో ఏప్రిల్ 6 లేక 7వ తేదీన కాంగ్రెస్ జాతీయ స్థాయి సభ ఉంటుందన్నారు. కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల విజయాల స్ఫూర్తితో జాతీయ స్థాయిలో గ్యారెంటీల ప్రకటన ఉంటుందన్నారు. తుక్కుగూడ సభలోనే జాతీయ స్థాయి గ్యారెంటీల ప్రకటన ఉంటుందన్నారు. ఈ సభకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ హాజరవుతారన్నారు. లోక్ సభ ఎన్నికల్లో 14 స్థానాలు గెలుచుకోవాలని, తమ 100 రోజుల పాలన ఈ ఎన్నికలకు రెఫరెండం అని అన్నారు. ప్రధాని మోడీ తన పదేళ్ల పాలనలో తెలంగాణకు ఏమి చేశారో తెలుపాలన్నారు. గుజరాత్ కు బుల్లెట్ రైలు తీసుకెళుతున్న మోడీ వికారాబాద్ కు కనీసం ఎంఎంటిఎస్ తీసుకురాలేదని విమర్శించారు. ఏమి చూసి మోడీకి ఓటు వేయాలని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తేనే ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

పదేండ్లుగా రాష్ట్రానికి ప్రధాని మోడీ ఏం చేశారని సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఏం చూసి బీజేపీకి ఓటేయాలని ఆయన నిలదీశారు. రాష్ట్రానికి వరప్రదాయిని అయిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు బీజేపీ పూర్తి చేయలేదని విమర్శించారు. బుల్లెట్ ట్రైన్‌ను గుజరాత్‌కు తీసుకెళ్లిన మోడీ, వికారాబాద్‌కు ఎంఎంటీఎస్ రైలు ఎందుకు తీసుకరాలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి నిధులు ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రానికి రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ ఆర్ఆర్) రాకుండా బీజేపీ ఎందుకు మోకాలడ్డుతున్నదని ప్రశ్నించారు. బీజేపీ నేతల వ్యవహారం ఎలా ఉందంటే, 'పెండ్లి పెద్దను చూసి పిల్లనివ్వాలన్నట్టుంది' అని ఎద్దేవా చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన ముఖ్యనాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం జరుగుతుందని భరోసానిచ్చారు. రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాల్లో 14 సీట్లను గెలవాలని మరోసారి పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో అందరి అభిప్రాయాలు, సర్వేల ఆధారంగానే పార్టీ అధిష్టానం అభ్యర్థులను ఎంపిక చేస్తున్నదని తెలిపారు. చేవెళ్ల, సికింద్రాబాద్, మల్కాజిగిరి నియోజకవర్గాలకు ఒకదానికొకటి సంబంధం ఉందన్నారు. అన్ని రకాలుగా ఆలోచించే చేవెళ్లలో రంజిత్ రెడ్డి, మల్కాజిగిరికి సునీతా మహేందర్ రెడ్డి, సికింద్రాబాద్‌కు దానం నాగేందర్‌ను అభ్యర్థులుగా ప్రకటించిందని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు రాష్ట్ర ప్రభుత్వ వంద రోజుల పరిపాలనకు రెఫరెండం అని తెలిపారు. తెలంగాణలో 14 పార్లమెంట్ స్థానాలను గెలిచి సోనియమ్మకు కృతజ్ఞతలు చెబుదామని తెలిపారు. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ఇది చక్కని అవకాశమని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యకర్తలకు అండగా నిలబడేందుకు, దేశాన్ని కాపాడుకునేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ

మిగతా 8లో..

TIMES OF VARTHA (27-03-24)fF_times of varha main (13-2).qxd 3/27/2024 5:04 AM Page 2

పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియకు శ్రీకారం

కలెక్టర్ పర్యవేక్షణలో నిర్వహణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. నిజామాబాద్ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు (పీ.ఓ), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏ.పీ.ఓ)లను, ఇతర పోలింగ్ అధికారులు (ఓ.పీ.ఓ)లను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు. రిజర్వ్ సిబ్బందిని కలుపుకుని జిల్లా పరిధిలోని ఆరు సెగ్మెంట్లకు గాను మొత్తం 7711 మంది పోలింగ్ సిబ్బందిని నియమిస్తూ ర్యాండమైజేషన్ జరిపారు. వీరిలో పీ.ఓలు 2008 మంది ఉండగా, ఏ.పీ.ఓ లు 2056, ఓ.పీ.ఓలు 3647 మంది ఉన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ విధుల కోసం నియమించబడిన సిబ్బందికి తక్షణమే ఉత్తర్వులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సీపీఓ జి.మల్లికార్జున్, శ్రీకాంత్, ఎన్ఐసి అధికారి రవికుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా గట్టి నిఘా

వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యం సేకరించేందుకు ప్రభుత్వపరంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో, పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం నిల్వలు రాకుండా గట్టి నిఘా ఉంచుతామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయమై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతికుమారి మంగళవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపడుతున్న చర్యల గురించి సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. ప్రస్తుత రబీ సీజన్ కు సంబంధించి 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలు సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. గతేడాది జిల్లాలో 460 కేంద్రాలు కొనసాగగా, ప్రస్తుతం 466 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సన్నాహక సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేశామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల రైతులందరికీ కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా ఆయా ప్రదేశాలను గుర్తించడం జరిగిందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులకు తావులేకుండా కేంద్రాలు సాఫీగా కొనసాగే లా అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతోనూ సమావేశమై స్పష్టమైన సూచనలు చేశామని, రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి ఎలాంటి జాప్యం లేకుండా వెంటదివెంట రైస్ మిల్లులకు చేరవేసేలా చొరవ చూపాల్సిందిగా సూచించామని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. ధాన్యం నిల్వ చేసేందుకు కోటీ 30 లక్షల గన్నీ బస్తాలు అవసరం ఉండగా, జిల్లాలో కోటీ 11 లక్షల గన్నీ బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం నిల్వలు రాకుండా గట్టి నిఘా కొనసాగిస్తామని అన్నారు.

పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సందర్భంగా జిల్లాలో నాలుగు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, ఈ చెక్ పోస్ట్ ల ద్వారా కూడా పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం జిల్లాలో ప్రవేశించకుండా కట్టడి చేస్తామని అన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలు, ఫ్లెక్సీలు, పోస్టర్ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తు.చ తప్పకుండా నిబంధనలు అమలయ్యేలా చర్యలు చేపట్టామని సీ.ఎస్ కు తెలిపారు. కాగా, వీ.సీ ముగిసిన అనంతరం కలెక్టర్ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విష యమై సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. ఏప్రిల్ మొదటి వారం లోపు జిల్లాలోని అన్ని నిర్దేశిత ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏప్రిల్ 10 లోపు అన్ని సెంటర్స్ రైతులకు అందుబాటులోకి రావాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా, నిర్లక్ష్యానికి తావివ్వకుండా రైతాంగ ప్రయోజనాలే కర్తవ్యంగా కొనుగోలు కేంద్రాలను నెలకొల్పాలని హితవు పలికారు. కేంద్రాల్లో తాగు నీరు, నీడ కోసం షామియానాలు వంటి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో పాటు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు వంటి వాటిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం నిల్వలను కేంద్రాలకు తెచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర పొందేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను రోజువారీగా పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు తన దృష్టికి తేవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, డీఎస్ఓ చంద్రప్రకాశ్, సివిల్ సప్లయిస్ డీ.ఎం జగదీశ్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, జిల్లా మార్కెటింగ్ అధికారిణి గంగూబాయి, సహకార శాఖ అధికారి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

నిరుద్యోగుల పై ఆర్థిక భారం మోపడం సరికాదు

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెను భారం పడుతుందని, గతంలో ఒక పేపర్ కు రూ. 200, 2 పేపర్లకు రూ. 300 ఫీజు ఉండేది కానీ ఇప్పుడు ఒక పేపర్ కి 1000 రూపాయలు రెండు పేపర్లు రాస్తే 2000 రూపాయల ఫీజు పెట్టడం సరికాదని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షలు ఫీజులు తగ్గించి తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు కానీ ఎన్నికల హామీకి విరుద్ధంగా అధిక ఫీజు నిర్ణయించారని, లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు టెట్ పరీక్షకు సన్నద్ధమవుతున్నారని తెలిపారు. ఇప్పటికే బిఆర్ఎస్ పాలనలో పరీక్ష ఫీజులు కట్టి కోచింగ్ తీసుకొని పరీక్షల్లో అవకతవకల వల్ల నిరుద్యోగులు ఆర్థికభారంతో ఉన్నారని, రేపటి నుంచి టెట్ పరీక్ష ఫీజు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో పాత ఫీజునే తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పరీక్ష సెంటర్లను కూడా నిరుద్యోగులకు అందుబాటులో ఉండే విధంగా సెంటర్ల సంఖ్య కూడా పెంచాలని, దీని వల్ల నిరుద్యోగుల పై ప్రయాణ భారం తగ్గనుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు అండగా ఉండాలని, ప్రభుత్వం పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని రఘురాం డిమాండ్ చేశారు

ఈవిఎం స్ట్రాంగ్ రూమ్లను పరిశీలించిన తహసీల్దార్...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల విజయ మేరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవిఎం స్ట్రాంగ్ రూమ్లను బోధన్ తహసీల్దార్ గంగాధర్ మంగళవారం సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ వరుణ్, సిబ్బంది ఉన్నారు.

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం

ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ అంకిత్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖా ఆధ్వర్యములో పోషణ్ పక్వాడా సందర్భముగా సమన్వయ సమావేశము ఏర్పాటు చేశారు. ఐ డి ఓ సి లోని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై పోషణ పక్వాడా సందర్భముగా మార్చి 9వ తేదీ నుంచి మార్చి 23 వరకు అంగన్వాడి కేంద్ర స్థాయి, మండల స్థాయి, ప్రాజెక్ట్ స్థాయిలో జరిగిన కార్యక్రమాలను, ఎస్ ఏ ఎం, ఎం ఏ ఎం పిల్లలకు అందిస్తున్న సేవల వివరాలను, అంగన్వాడి కేంద్రాలలో ఉన్న మౌలిక సదుపాయాల గురించి సమీక్ష నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి ఎస్.కె. రసూల్ బీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశములో జిల్లా స్థాయి అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ సుదర్శనం, సమగ్ర శిక్షా అభియాన్ సేక్తోరల్ ఆఫీసర్ పి. శ్రీనివాస్, జిల్లా వెనుక బడిన తరగతుల శాఖా సహాయ అధికారి టీ. కిషన్, జిల్లా గిరిజన సంక్షేమాదికారి నాగ రావ్, మిషన్ భగీరథ ఎక్స్యూటివ్ ఇంజనీర్ కే. రాకేశ్, ఆయుష్ డిపార్ట్మెంట్ కో ఆర్డినేటర్ యస్. రాంమోహన్, జిల్లా పంచాయతి కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, మండల స్థాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, ఐకేపి, ఏపియంలు మహిళా శిశు సంక్షేమ శాఖా సీడీపీవో లు, సూపర్ వైజర్ లు పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు సేవ చేసే అవకాశం దక్కిందని భావిస్తున్నా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్

పదవీ బాధ్యతలు స్వీకరించిన కుంట రమేష్ రెడ్డి

సహకరించిన ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు

రైతులకు లక్ష రూపాయలు ఉన్న భీమా ను రెండు లక్షలకు పెంచుతాం

అందరి సహాయ సహకారాలతో సంస్థ అభివృద్ధికి కృషి చేస్తా

డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గా ఎన్నికైన ఈ పదవి ద్వారా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేస్తానని, రైతులకు ఈ విధంగా సేవలు చేసే భాగ్యం కలిగిందని భావిస్తానని డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి అన్నారు.నిజామాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గా కుంట రమేష్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. మంగళ వారం యంసి మీటింగ్ హాల్ లో డి సి ఓ శ్రీనివాస్ రావు చేతుల మీదిగా నియామక పత్రం అందుకున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. పదవి బాధ్యతలు చేపట్టట్టిన రమేష్ రెడ్డిని పలువురు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 21న అవిశ్వాసం నెగ్గడంతో తనపై ఉన్న నమ్మకంతో డైరెక్టర్లు సహకరించి ఏకగ్రీవం ఎన్నుకున్నందుకు గాను డైరెక్టర్లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా దీనికి సహకరించిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్ లకు, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ పదవి ద్వారా జిల్లా రైతన్నలకు సేవ చేసే అదృష్టం రావడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు రైతులకు ఉన్న లక్ష రూపాయల బీమా సౌకర్యాన్ని రెండు లక్షలకు పెంచుతామని ఆయన అన్నారు. అంతేకాకుండా ఎల్లవేళలా రైతులకు తన సహకారం ఉంటుందని, రైతులకు, డైరెక్టర్లకు ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. తనపై నమ్మకంతో ఏకగ్రీవం చేసినందుకు ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా బ్యాంకు అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. సహచర డైరెక్టర్లకు హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నామన్నారు.డి సి ఓ ఎన్. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. మార్చ్ 21న అవిశ్వాసం నెగ్గి చైర్మన్ పదవి ఖాళీ కావడంతో మంగళవారం నామినేషన్ ప్రక్రియ నిర్వహించామని, చైర్మన్ పదవికి కుంట రమేష్ రెడ్డి ఒక్కరే నాలుగు సెట్లు నామినేషన్ వేశారని, స్క్రూటీని అనంతరం ఒక్కరే ఉండడంతో కుంట రమేష్ రెడ్డిని ఏకగ్రీవంగా డిసిసిబి చైర్మన్ గా ప్రకటించడం జరిగిందని అన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించి నియామక పత్రం అందజేశారు. పాలక వర్గం 20 మందికి గాను 16 మంది హాజరు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో నాగభూషణం వందే, డైరెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెల్లాల్ చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తనీయం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గ ప్రజలకు తాగు నీటి ఎద్దడి తలెత్తనీయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంగళవారం అలీసాగర్, బోధన్ పట్టణ శివారులోని బెల్లాల్ చెరువులను పరిశీలించారు. చెరువులో ఉన్న నీటి సామర్థ్యం, నిలువ వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు అధికారితో చరవాణి ద్వారా మాట్లాడి అలీ సాగర్ ప్రాజెక్టు, బెల్లాల్ చెరువును నింపేందుకు నీటిని విడుదల చేయాలని కోరారు. నీరు వృధా పోకుండా తక్కువ క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని సూచించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. బోధన్ పట్టణానికి తాగునీరు అందించే బెల్లాల్ చెరువులో ప్రస్తుతం తొమ్మిదిన్నర అడుగులు నీటి మట్టం ఉందన్నారు. వేసవి కాలం దృష్ట్యా నీటి ఆవిరి పెరిగి చెరువులో నీటిమట్టం తగ్గిపోతుందని పేర్కొన్నారు. దీంతో నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి బోధన్ తాగునీటి అవసరాల నిమిత్తం నీటిని విడుదల చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. బెల్లాల్ చెరువుతో పాటు జిల్లాలోని ఆయా ప్రాంతాలలో ఉన్న చెరువులలో గుర్రపు డెక్క పెరిగిపోయిందని తెలిపారు. గుర్రపు డెక్క నివారణకు అవసరమైన నూతన టెక్నాలజీ ద్వారా చర్యలు చేపట్టేందుకు అధికారులు దృష్టి సాధించాలని, జిల్లా కలెక్టర్ సైతం తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి రాజిరెడ్డి, మహిపాల్ రెడ్డి, డీసీసీ డెలిగేట్ గంగాశంకర్, నీటి పారుదల శాఖ డిఈ లోక్ నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, ధూళిపాళ పౌల్, నాయకులు దాము, ఇంద్రకరణ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు పాషా మొయినుద్దీన్, నాగేశ్వర రావు, మందర్నా రవి, సంజీవ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఎ.సి.పి టి. నారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవర్ ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్వాడిలో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఏసిపి టి. నారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించి,ప్రజల మన్ననలు పొందాలని, ఆటోలు లైసెన్స్ లేని వారికి ఆటోలు అద్దెకు ఇవ్వరాదని,రాత్రి పగలు తేడా లేకుండా సేవ చేస్తున్న ఆటో డ్రైవర్లకు అభినందనలు అని అన్నారు.ఎవ్వరూ కూడా మద్యం తాగి ఆటోలు నడుపరాదని, ఓవర్ లోడ్ ఎక్కించుకోరాదని,ఫోన్ మాట్లాడుతూ ఆటో నడుపరాదని ట్రాఫిక్ రూల్స్ ప్రతీ ఒక్కరు పాటించాలని సూచించారు.అంతేకాకుండాఎవ్వరూ కూడా ఎక్కువ ట్రిప్పులు కొట్టాలని తొందరపడకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రతీ ఒక్కరూ తమ ఆటోలను రోడ్డు ప్రక్కన మాత్రమే ఆటోలు పార్క్ చేసుకోవాలని, ఎక్కడపడితే అక్కడ నిలుపడం వలన ట్రిఫిక్ కు ఇబ్బందులు తలెత్తుతాయని,ఆటోలకు నెంబర్లు లేకుండా నడుపరాదని, రిజిస్ట్రేషన్ నెంబర్ కనపడేలా ఉండాలని,ఆటోలకు నెంబర్ సిస్టమ్ ఉండడం తలన దొంగతనాలు, ప్రమాదాలు జరిగినప్పుడు తొందరగా గుర్తించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వాహనాలను నడిపి గమ్యస్థలానికి చేరుకోవాలని,ఆటోలలో మహిళా ప్రయాణికులు ఎక్కినప్పుడు మర్యాదపూర్వకంగా మాట్లాడాలని తెలియజేశారు.ఈ కార్యాక్రమంలో నిజామాబాద్ ఎ.సి.పి ఎల్. రాజా వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వి. వెంకట నారాయణ, టౌన్ సి.ఐ.బి.నరహరి,టౌన్ 1 ఎస్.హెచ్.ఓ డి. విజయ్ బాబు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 27-03-2024

ప్రజలకు త్రాగునీటి కొరత ఉండకూడదు..

ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మరో మూడు నెలల వరకు ప్రజలు త్రాగునీటిని పరిమితంగా వాడుకొంటూ ఉండాలని అలాగే నిజామాబాద్ పలు గ్రామాల వాసులకు త్రాగునీటి కొరత ఉండకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామ శివారులోని అలీసాగర్ రిజర్వాయర్‌ను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా రిజర్వాయర్‌లో నీటి మట్టంపై ఆరా తీశారు. అందులో ఉన్న నీటితో ఎన్నిరోజుల వరకు పట్టణ వాసులకు త్రాగునీటిని సరఫరా చేయొచ్చో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రౌండ్ వాటర్ లెవెల్స్ దారుణంగా పడిపోతున్న దృష్ట్యా పట్టణ, గ్రామ వాసులకు త్రాగునీరు కోసం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని అలీసాగర్ రిజర్వాయర్‌ను నింపుకోవడం జరుగుతదని, అలాగే ప్రజలు కూడా నీటిని వృధా చేయరాదన్నారు. మార్చిలో ఎండలు మండిపోతున్న నేపథ్యంలో నీటికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు వస్తాయని దీనిని అధిగమించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. త్రాగునీటికి ఇబ్బందులు కలుగకుండా నిజాంసాగర్ ద్వారా గాని, అలీసాగర్ లిఫ్ట్ ద్వారా గాని బోధన్, నిజామాబాద్ పట్టణ వాసులతో పాటు పలు గ్రామాలకునీటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలీసాగర్ లిఫ్ట్ ద్వారా మాక్లూర్, నవీపేట మండలాలకు నీటిని సప్లై చేయడం జరుగుతుందని అన్నారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించ కుండా ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటిని మరో మూడు నెలల వరకు ప్రజలకు అందించాలని సూచించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు థాహెర్ బిన్ హందాన్, జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితయాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానలా మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, నాయకులు రామ్మోహన్,ఈరంటీలింగం, మాజీ సర్పంచులు భాస్కర్ రెడ్డి, సాయిరెడ్డి, సొసైటీ చైర్మన్ నారాయణ, ఎల్లయ్యయాదవ్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు నవీన్, ఎస్ఐ వంశీ కృష్ణ, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

మొవ్వ నాగేశ్వరరావు మృతి హక్కుల రంగానికి తీరనిలోటు

జె సి ఎస్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ గొర్రెపాటి మాధవరావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ సభ్యులు, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు మొవ్వ నాగేశ్వర రావు (88) మృతి హక్కుల రంగానికి కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు అని జె సి ఎస్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ గొర్రెపాటి మాధవరావు అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేశారని, హక్కుల హక్కుల రంగంలో సేవలందించారని అన్నారు.

రాంపూర్ సావిత్రి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన

మాజీ స్పీకర్, పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో వృద్ధాప్యంతో మరణించిన సమీప బందువు రాంపూర్ సావిత్రి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,మాజీ డిసిసిబి చైర్మన్, బారాస పార్టీ రాష్ట్ర నాయకులు పోచారం భాస్కర్ రెడ.స్వర్గీయ రాంపూర్ సావిత్రి మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన పోచారం ఆమె కుమారులు నసురుల్లాబాద్ మండల వైస్ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి,నరసింహ రెడ్డి,బాపు రెడ్డి,రవీందర్ రెడలను ఓదార్చి తమ ప్రగాఢ సాను భూతిని, సంతాపాన్ని తెలియజేసారు. అనంతరం బీర్కూర్ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో బీర్కూర్ సొసైటీ వైస్ చైర్మన్ రాధాకృష్ణ సోదరుడు విజయ్‌గారు అనారోగ్యంతో మర ణించడంతో విజయ్ బౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన పోచారం. రాధాకృష్ణ కుటుంబ సభ్యులను పరా మర్శించిన పోచారం వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు కామారెడ్డి జిల్లా రైతు సమ స్వయ సమితి అధ్యక్షులు దుద్దాల అంజిరెడ్డి,నియోజక వర్గ ప్రజాప్రతినిదులు, పోచారం వెంట ఉన్నారు.

కళ్లెడి లో కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలకు సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

కల్లడి గ్రామంలో మంగళ వారం కాంగ్రేస్ పార్టీ నాయకులు,ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భముగా వక్తలు మాట్లాడుతూ,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపుకోసం ప్రతి కార్యకర్తలు కస్టపడి పని చేయాలని అన్నారు. ప్రతి కార్యకర్తలు గ్రామలలో సమస్యలుంటే ముఖ్యనాయకుల దృష్టికి తేవాలని, ప్రభుత్వ పతకాలు ప్రతి పేదింటి కుటుంబాలకు చెందేవిదంగా పని చేయాలని అన్నారు. కర్యాక్రమములో కాంగ్రేస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పులిమంటి ప్రకాష్,డీసీసీ సెక్రెట్రి దేగపోశెట్టి,మాజీ సర్పంచ్ ఎడ్ల గంగాధర్, ఎడ్ల పోశెట్టి,మాజీ ఎంపీటీసీ బండారి రమేష్, మాజీ ఉపసర్పంచ్ నీలగిరి శ్రీనివాస్,జంగిటి శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో యున్న వ్యక్తిని ఆసుపత్రికి తరలింపు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామరామాలయం ముందు, గుర్తుతెలియని వ్యక్తి కొన్ని రోజులుగా అనారోగ్యముతో యున్నాడు. దీనిని గమనించిన హనుమాన్ దీక్ష భక్తులు, గ్రామప్రజలు, మాక్లూర్ పోలీసులకు తెలియజేయగా, వారు వచ్చి, 108 కి డైల్ చేసి నిజామాబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భముగా గ్రామస్తులు పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, బాలరామ్‌లకు అభినందనలు తెలిపారు. అలాగే 108 సిబ్బందికి కూడా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భముగా స్థానిక హనుమాన్ భక్తులు మాట్లాడుతూ,ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు రోడ్డుకు ఇరువైపుల అనారోగ్యముచేత గాని, ఎలాంటి పరిస్థిలోయున్న అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరిలించి కాపాడాలని కోరారు.

హాస్పిటల్ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని సూపరిండెంట్‌కు సమ్మె నోటీసు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఏరియా హాస్పిటల్ ,ఎం సి హెచ్ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ తదితర కార్మికులకు రావాల్సిన నాలుగు నెలల బకాయి వేతనాలు (మార్చి నెలతో కలిపి) చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏ హెచ్ , ఎం సి హెచ్ హాస్పటల్ సూపరిండెంట్ శ్రీనివాస్ ప్రసాద్ కి మంగళవారం సమ్మె నోటీసు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ సంబంధిత కాంట్రాక్టర్ మార్చ్ నెలతో కలిపి నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని, దశలవారీగా ప్రతిరోజు నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. అసలే చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న కార్మికులకు నెలల తరబడి కాంట్రాక్టర్ జీతాలు చెల్లించకపోవడం సరియైన పద్ధతి కాదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్, కమరుద్దీన్, రేణుక, సంతోష్ గౌడ్, సురేఖ, గంగారాం, తదితరులు, పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

డిచ్పల్లిలోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో "నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా" 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి యూనివర్సిటీ రిజిస్టర్ ఎమ్. యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వ విద్యాలయంలో విద్యార్థుల వికాసానికి చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని ఆయన అన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ దత్త హరి విద్యార్థులను ఉద్దేశించి విద్యా ర్థుల భవిష్యత్తుకు క్రీడలు కూడా భాగమేనని అన్నారు. యూనివర్సిటీ అధ్యక్షుడు కోమిర శ్రీశైలం మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల్లో నైపుణ్యం మరియు ఆరోగ్యానికి క్రీడలు ప్రధాన మైనవని,అదే విధంగా విద్యార్థులలో స్నేహభావాన్ని ఈ క్రీడా పోటీలతో సాధ్యమవు తాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్,యూనివర్సిటీ కమిటీ నాయకులు రాజేందర్, సాగర్ నాయక్, నిరంజన్,శ్రీకాంత్,విజయ్ కుమార్,అశ్విన్ అనిల్,నవీన్,అనిల్,నంద పాల్గొన్నారు.

అన్నదాతల అరణ్య రోదన..

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి జిల్లాలోని రైతులు నీళ్లు లేక బోరులు బావులు అడుగంటి పోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయి. సోమవారం రామారెడ్డి మండలం మోషంపూర్ గ్రామంలో కరంటు సరిగ్గా రాకుండా ట్రాన్సఫార్మార్ కాలిపోయింది.. రైతులు తల రూ.500లు డబ్బులు జమచేసుకొని ఖర్చులకు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వం విద్యుత్ కార్యాలయంకు ట్రాక్టర్ లో బయలుదేరారు. ఇలా అనేక గ్రామాలు ఆగం అయితున్నాయి. ఈ విషయం తెలుసుకున్న సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి, భారస నాయకులు రాజేశ్వరరావు, జిల్లా భారస నాయకులు శీను నాయక్ వెళ్లి రైతులతో మాట్లాడి వారి బాధను అడిగి తెలుసుకున్నారు. రాజేశ్వరరావు విద్యుత్ అధికారులకు చరవాణి ద్వారా మాట్లాడారు. పంటలు ఎండిపోతే విద్యుత్ అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని ఆగ్రహం చెందారు. వెంటనే ట్రాన్సఫార్మర్ ఇప్పించారు. అంతే కాకుండా కొత్త 25 కేజీ ట్రాన్స ఫార్మర్ మంజురు ఇవ్వాలని అధికారులకు సూచించారు. అందుకు స్పందించిన అధికారులు 25 కేజీ ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. రైతులు మాట్లాడుతు 9 సంవత్సరల నుండి ఒక్కసారి కూడ కరంటు మోటార్లు, ట్రాన్సఫర్లు కాలిపోలేదని ఇప్పుడు మా పరిస్థితి ఇలా దాపూరించదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మొట్టే శివయ్య, మెరుగు భూమయ్య, మెరుగు నరేష్, సంఘ జాడ సాయిలు,దువ్వాలా కుబేరం పాల్గొన్నారు.

గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మంగళవారం నాడు, హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, సిఎంఆర్ లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ ఎన్.ఐ.సి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, దేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, (461) గ్రామ పంచాయితీల్లో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యచరణ ప్రకారము చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని,ఐకెపి ఆధ్వర్యంలో (49), పిఏసీఎస్ ఆధ్వర్యంలో (125), జిసీసీ (7), ఇతర (4) కలిపి మొత్తం (185) కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు, అట్టి కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ప్యాడి క్లీనర్, టార్పలిన్స్ , గన్నిస్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కస్టం మిల్లింగ్ రైస్ (సిఏంఆర్) లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ప్రసాద్, డిసిఏస్ఓ కృష్ణవేణి, డిసిఓ,డిఎఓ, డిహెచ్ఓ మరియన్న, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు...

అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్లు పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అక్రమంగా మొరం తరలిస్తున్న మొరం టిప్పర్లను పట్టుకున్నట్లు పట్టణ సీఐ వీరయ్య పేర్కొన్నారు. బోధన్ పట్టణ శివారు బెల్లాల్ ప్రాంతంలో గత పది రోజులుగా అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్న నేపథ్యంలో సోమవారం రాత్రి అక్రమంగా మొరం తవ్వుతూ తరలిస్తున్న రెండు టిప్పర్ లను బోధన్ పట్టణ పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న టిప్పర్లను బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ శివారులోని బెలాల్ రోడ్డు నుండి మొరం తరలిస్తున్నట్లు సమాచారం వచ్చిందని తెలిపారు. గత వారం రోజులుగా అర్ధరాత్రి సమయంలో మొరం తరలిస్తున్నారని ఫిర్యాదు రావడంతో అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్న టిప్పర్లను పట్టుకుని ఠాణాకు తరలించి కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 27-03-2024

బిజెపి జహీరాబాద్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇంచార్జీగా పుల్కల్ సాయిలు నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బిజెపి జహీరాబాద్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇంచార్జీగా బిచ్కుంద మండలం పుల్కల్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు జుట్టు సాయి లు ను బిజెపి అధిష్టానం నియమించింది. పుల్కల్ సాయిలు గతంలో బిజెపి పార్టీలో పలు కీలక పదవులు నిర్వహించి సంపూర్ణ స్థాయిలో న్యాయం చేసి జుక్కల్ నియోజకవర్గం లో బిజెపి పార్టీ అభివృద్ధికి తన శాయశక్తుల విశేష కృషి చేశారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గతంలో బాధ్యతలు నిర్వహించి పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. జుక్కల్ అసెంబ్లీకి బిజెపి పార్టీ తరపున పోటీ చేసి ఓట్లు సాధించడంలో తన వంతు పాత్ర పోషించారు. ఆనాటి నుండి నేటి వరకు బిజెపి పార్టీ అధిష్టానం ఏ బాధ్యత అప్పగించిన నిస్వార్థంగా సేవలు అందించి బిజెపి పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, ఎండల లక్ష్మీనారాయణకు అనుంగా అనుచరుడిగా పేరు ఉంది. బిజెపి పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం ఆయనను బిజెపి జహీరాబాద్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించింది. ఆయన నియమకం పట్ల జుక్కల్ నియోజకవర్గం లోని బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నియమకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర, జిల్లా, నాయకులందరికీ పేరుపేరునా ప్రత్యేకంగా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతభివందనాలు తెలియజేశారు. బిజెపి పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో విస్తృతంగా పర్యటించి దళిత నాయకులను ఏకం చేసి, బిజెపి పార్టీ అభివృద్ధితో పాటు బిజెపి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్ విజయానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధితో పాటు బిజెపి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్ విజయానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

నా రాజకీయ వారసుడు పోచారం భాస్కర్ రెడ్డి

కేసీఆర్ సూచనతో పోచారం భాస్కర్ రెడ్డిని బారాస పార్టీ నియోజకవర్గ ఇంచార్జీగా నియమిస్తున్నాను : పోచారం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి బారాస పార్టీ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం బాన్సువాడ పట్టణ శివారు, కొల్లూరు రోడ్డు లోని ఎస్ ఎం బి హాల్ లో జరిగింది. మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ బారాస పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ , బారాస పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , కామారెడ్డి జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు డి. అంజిరెడ్డి, మాజీ శాసనసభ్యులు కత్తెర గంగాధర్, బంజారా సేవా సమితి జిల్లా అధ్యక్షుడు బద్యానాయక్, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ.. విస్తృత స్థాయి సమావేశానికి పెద్ద ఎత్తున హాజరైన బారాస పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు. నా రాజకీయ వారసత్వానికి సంబంధించిన సందిగ్ధతకు తెరదించుతూ బారాస పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలతో పోచారం భాస్కర్ రెడ్డి ని నా రాజకీయ వారసుడుగా ప్రకటిస్తున్నాను. అదేవిధంగా పోచారం భాస్కర్ రెడ్డి నీ బారాస పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జీ గా నియమిస్తున్నాను. మనమందరం కలిసి కట్టుగా కృషి చేసి జహీరాబాద్ బారాస పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి. మన ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే మన తరపున బారాస పార్టీ ఎంపీ అభ్యర్థి ఢిల్లీలో ఉండాలి. గతంలో ఎంపీ లుగా పనిచేసి ఇప్పుడు బిజెపి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఉన్న బిబి పాటిల్, సురేష్ షేట్కార్ లు ఈ ప్రాంత అభివృద్ధికి ఏ మాత్రం నిధులు తీసుకురాలేదు. పదేళ్ళు అధికారంలో ఉండి ఏం పని చేశావు బిబి పాటిల్ ను అడుగుతున్నా. ఢిల్లీలో కూర్చోని స్వంత ఫైరవీలు, వ్యాపారులు చేసుకోవడం తప్ప ఈ ప్రాంత ప్రజలకు అయన ఏ మేలు చేయలేదు. ప్రజల సమస్యలను బాగు చేయడానికి గ్రామాలలో ఏనాడు తిరిగింది లేదు, ప్రజల సమస్యలు తెలుకున్నది లేదు. బిబి పాటిల్ ఎందుకు ఓట్లు

వెయ్యాలి ?. సురేష్ షెట్కార్ కూడా గతంలో అయిదేళ్ళు ఎంపీ గా పనిచేశాడు. నువ్వు అప్పుడు ఏం పని చేశావు చెప్పి ఇప్పుడు ఓట్లు అడుగు. బారాస ప్రభుత్వంలో కేసీఆర్ సహకారంతో పుష్కలంగా నిధులు తీసుకువచ్చి నేను బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాను. ఈరోజు ఓట్లు అడిగే అర్హత నాకు మాత్రమే ఉన్నది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజలలో వ్యతిరేకత మొదలైంది. దీనిని మనం సానుకూలంగా మలుచుకోవాలి. కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో 420 హామీలను ఇచ్చింది. రైతుబంధు పథకం మొత్తాన్ని రూ. 10,000 నుండి రూ. 15,000 కు పెంచుతాం అన్నారు, ఇప్పటి వరకు పెంచలేదు సరికదా అసలు మూడు ఎకరాలకు మించి ఇయ్యలేదు. రుణమాఫీ లేదు, 24 గంటల కరంటు రావడం లేదు. కౌలు రైతులకు రూ. 15,000 ఆర్థిక సహాయం, వ్యవసాయ కూలీలకు రూ. 12,500 లేదు. క్వింటాలుకు బోనస్ రూ. 500 అమలు చేయలేదు. నిరుద్యోగ భృతి లేదు, ఇందిరమ్మ ఇల్లు లేవు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు ఇంకా మొదలు పెట్టలేదు. మహిళలకు రూ. 2500 భృతి అన్నారు, ఇంకా లేదు. మొత్తం 420 హామీలలో ఏవి అమలు కావడం లేదు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏం చెప్పి ఓట్లు అడుగుతారు. అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం ఆర్టీసీ కార్పొరేషన్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ట్రాన్స్ కో , గ్యాస్ సిలెండర్ సబ్సిడీని పౌరసరఫరాల కార్పొరేషన్ భరిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన నిధుల నుండి రూపాయి కూడా ఖర్చు చేయడం లేదు. 110 రోజులైంది ఏ అర్హతతో ఓట్లు అడుగుతారు. రైతులను కడుపులో పెట్టుకుని కాపాడిన బారాస పార్టికి మాత్రమే ఓట్లు అడిగేహక్కుఉన్నది. రాజకీయాలలో బళ్ళు ఓడలు అవుతాయి, ఓడలు బళ్ళు అవుతాయి. పార్లమెంట్ ఎన్నికల తదుపరి రాజకీయాలలో ఎలాంటి మార్పులు వస్తాయో ఎవ్వరికీ తెలీదు. ఎప్పుడు ఏమైనా జరగవచ్చు. మనకు ఇప్పుడు చీకటి రోజులు వచ్చాయి, భవిష్యత్తులో మళ్ళీ మంచి రోజులువస్తాయి. ముఖ్యమంత్రి, మంత్రులు శాశ్వతం కాదు, కానీ శాసనసభ్యుడు మాత్రం అయిదేళ్ళు శాశ్వతం. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో పంటలు ఎండిపోతున్నాయి. బారాస పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గుంట కూడా ఎండిపోలేదు. పట్టించుకునే నాధుడు లేడు. కేసీఆర్ ఉన్నప్పుడు పంటలు ఎందుకు ఎండిపోలేదు, ఇప్పుడు ఎందుకు ఎండుతున్నాయని రైతులు ఆలోచిస్తున్నారు. రైతుబంధు డబ్బులు ఠంచనుగా వచ్చేవి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే ఏడాదికి మూడు లక్షల కోట్ల రూపాయల నిధులు కావాలి. పాత పద్ధతిలో రైతుబంధు ఇవ్వడానికి రూ. 15,000 కోట్లే లేవు. ఇంకా మిగిలినవి ఎలా తెస్తారు. అధికారంలోకి రావాలనే కోరికతో అలివికాని హామీలు ఇచ్చారు. అనీల్ కుమార్ ని మంచి మెజారిటీతో గెలిపించుకుందాం. నేను ఎమ్మెల్యే గా, అనీల్ కుమార్ ఎంపీ గా ఈ ప్రాంత అభివృద్ధి కోసం పనిచేస్తాం. ఈ ప్రాంతం మీదుగా నూతన బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ ను తీసుకువచ్చి మన ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చేందే విదంగా కృషి చేస్తామని హామీ ఇస్తున్నాం. కొన్ని సోషల్ మీడియాలో నేను కాంగ్రెస్ పార్టీలోకి మారుతున్నట్లు అవాస్తవ కథనాలు వస్తున్నాయి. నాకు బారాస పార్టీలో గౌరవం ఉన్నది. పదవులు అనుభవించి పార్టీలు మారే వాడిని కాదు. నేను బారాస పార్టీలోనే ఉంటాను. కేసీ ఆర్ నాయకత్వం లోనే కొనసాగుతాను అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విస్తృతంగా బారా స కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా కృషి చేయాలి

- ఏప్రిల్ 1 నుంచి అందుబాటులోకి కొనుగోలు కేంద్రాలు
- రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకూడదు
- సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

యాసంగిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. రబీ వరి ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో మంగళవారం ఆయా శాఖల అధికారులతో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, సీఈఓలు, ఐకెపి సీసీలు, మెప్మా ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో యాసంగిలో సాధారణానికి మించి అధిక విస్తీర్ణంలో వరి పండించారని, 11.72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి చేతికందుతుందని అంచనా వేశామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈసారి జిల్లాలో 462 కొనుగోలు కేంద్రాల ద్వారా 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించామని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ వెల్లడించారు. వీటిలో సహకార సంఘాల ఆధ్వర్యంలో 417 కేంద్రాలు, ఐకెపి ద్వారా 39, మెప్మా ఆధ్వర్యంలో 06 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర పొందేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2203, సాధారణ రకానికి రూ. 2183 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్నిమౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద తగిన నీడ, నీటి వసతి కల్పించాలన్నారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈసారి కొత్తగా సెకండ్ ఓ.టీ.పీలో ఐరిస్ ను కాప్చర్ చేయడం జరుగుతుందని వివరించారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను జయవంతం చేయాలన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. కాగా, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున కొనుగోలు కేంద్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులతో ప్రారంభోత్సవాలు చేయించకూడదని, అధికారులు ప్రారంభించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఫ్లెక్సీలలో కూడా ఫోటోలు ఉండకూడదని, కేవలం రైతులకు ఉపయోగపడే సూచనలు మాత్రమే ముద్రించాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ధాన్యం కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. నాణ్యతా ప్రమాణాలను సాకుగా చేసుకుని రైతులను నష్టపర్చే ప్రయత్నాలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, రైతుల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశమైనందున ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. కాగా, రైతులు దళారులకు ధాన్యం కట్టబెట్టి మోసపోకుండా, ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో డీఎస్ఓ చంద్రప్రకాశ్, సివిల్ సప్లయిస్ డీ.ఎం జగదీశ్, జిల్లా మార్కెటింగ్ అధికారిణి గంగూబాయి, సహకార శాఖ అధికారి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉపసర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని కిస్టాపూర్ గ్రామ ఉపసర్పంచ్ విజయ్ మృతి చెందడంతో మంగళవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ విజయ్ మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించి తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి, ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు సత్యం, పుల్లెని పేరయ్య ,తదితరులు ,ఉన్నారు.

వారం రోజుల్లోనే సొంతగూటికి చేరిన దేశాయి పేట్ మాజీ ఉపసర్పంచ్ గాండ్ల

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలంలోని దేశాయి పేట్ గ్రామ ఉప సర్పంచ్ గాండ్ల హనుమాన్లు మంగళవారం మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారం రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న మాజీ ఉపసర్పంచ్ వారం రోజుల్లోనే తిరిగి సొంతగూటికి చేరడం హాట్ టాపిక్ గా మారింది.

పోచారం భాస్కర్ రెడ్డిని సత్కరించిన కోనాపూర్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జిగా పోచారం భాస్కర్ రెడ్డి పేరును ప్రకటించిన నేపథ్యంలో బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఎంపిటిసి జెట్టి హనుమాన్లు, యువ నాయకుడు రాజేశ్వర్గౌడ్ ఆధ్వర్యంలో పోచారం భాస్కర్ రెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోనాపూర్ గ్రామ బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

5 కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు బాన్సువాడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుండి బుధవారం ఉదయం 8 గంటలకు ఫైకే రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని 100% ఓటింగ్ కొరకు ఓటర్లకు అవగాహన కల్పించేందుకు 5కే రన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పోతంగల్ చెక్పోస్ట్ వద్ద నగదు పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ వద్ద మంగళవారం మహారాష్ట్ర నుంచి తెలంగాణ వైపు వస్తున్న ఒక వ్యక్తి వద్ద రెండు లక్షల ఇరవై తొమ్మిది వేలు స్వాధీనం చేసుకున్నట్లు కోటగిరి ఎస్సై సందీప్ తెలిపారు. ఈ నగదును బాన్సువాడ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు వెల్లడించారు. 50 వేలకు మించి నగదును తీసుకెళ్తే సరైన ధ్రువీకరణ పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 27-03-2024

ఎన్నికలకు సిద్ధం

- పూర్తయిన బిఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక
- ప్రజామోదం పొందిన సామాజికతూకం
- రాష్ట్రవ్యాప్తంగా అధినేత పర్యటన
- ఊరూరా ప్రచారంలో ముఖ్యనేతలు
- రేసులో గెలుపు గుర్రాలు
- పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయ ఢంకా..

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేసే మొత్తం 17 స్థానాలకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. హైదరాబాద్ అభ్యర్థి ప్రకటనతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తయ్యింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమతూకం పాటించడంతో బహుజన ప్రజా విశ్వాసాన్ని చూరగొన్నది. ప్రజాబలం వున్న నేతలను ఎంపికచేయడం ద్వారా ప్రత్యర్థి పార్టీలకన్నా విజయావకాశాలు మెరుగ్గా సాధించే పరిస్థితి కల్పించారు. లిస్టు ప్రకటనతోనే ఒక విశ్వాసం నెలకొనడం గమనార్హం. ఇటీవలి అసెంబ్లీ ఫలితాల అనంతర పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ పాలనను ప్రజలు తిరిగి గుర్తుకుచేసుకుంటున్న పరిస్థితి ఉంది. ఇది సర్వత్రా వ్యాపిస్తున్నది. ఈ నేపథ్యంలో ముందుకు వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో విజయదుందుభి మోగించేందుకు పార్టీ సన్నద్ధమైంది. అధినేత కేసీఆర్ దీవెనలతో ఎన్నికల కార్యక్షేత్రంలోకి ఎక్కడికక్కడ అభ్యర్థులు దూసుకుపోనున్నారు. కాగా ఇప్పటికే ప్రకటించిన కొందరు అభ్యర్థులు వారి వారి పార్లమెంటు నియోజక వర్గాల్లో పర్యటిస్తూ ప్రజలకు చేరువవుతున్నారు. ఈ సందర్భంగా వారికి ప్రజల్లోంచి అనూహ్యమద్దతు లభిస్తుండడం గమనార్హం. పార్టీ ముఖ్యనేతలు ప్రజాప్రతినిధులు అన్ని పార్లమెంటు స్థానాల పరిధిలో విస్తృత ప్రచారాన్ని చేపట్టి ప్రజల ఆదరణను పొందేందుకు సమాయత్తమైతున్నారు. కాగా ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేసేందుకు అధినేత కేసీఆర్ త్వరలోనే రంగంలోకి దిగనున్నట్టు సమాచారం. రాష్ట్రవ్యాప్త పర్యటనలతో అటు పార్టీ శ్రేణుల్లో ఇటు ప్రజల్లో పునరుత్తేజాన్ని నింపి బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రజా మద్దతు కూడగట్టనున్నారు.

మొత్తం బీఆర్ఎస్ అభ్యర్థుల లిస్టు

1)ఖమ్మం - నామా నాగేశ్వర్ రావు(ఓసీ)
2) మహబూబాబాద్ (ఎస్టీ)మాలోత్ కవిత
3) కరీంనగర్ - బోయినిపల్లి వినోద్ కుమార్ (ఓసీ)
4)పెద్దపల్లి(ఎస్ .సి) -కొప్పుల ఈశ్వర్
5)మహబూబ్ నగర్ -మన్నె శ్రీనివాస్ రెడ్డి (ఓసీ)
6)చేవెళ్ల -కాసాని జ్ఞానేశ్వర్ (బీసీ)
7)వరంగల్ (ఎస్ .సి)-డాక్టర్ కడియం కావ్య
8)నిజామాబాద్ -బాజి రెడ్డి గోవర్ధన్ (బీసీ)
9)జహీరాబాద్ -గాలి అనిల్ కుమార్ (బీసీ)
10) ఆదిలాబాద్(ఎస్టీ) -ఆత్రం సక్కు (ఆదివాసీ)
11)మల్కాజ్ గిరి -రాగిడి లక్ష్మా రెడ్డి (ఓసీ)
12)మెదక్ -పి .వెంకట్రామి రెడ్డి (ఓసీ)
13)నాగర్ కర్నూల్ (ఎస్సీ)-ఆర్ .ఎస్ .ప్రవీణ్ కుమార్ .

14) సికింద్రాబాద్ - తీగుళ్ల పద్మారావు గౌడ్ (బీసీ)
15) భువనగిరి - క్యామ మల్లేశ్ (బీసీ)
16) నల్గొండ - కంచర్ల కృష్ణారెడ్డి (ఓసీ)
17) హైదరాబాద్ - గడ్డం శ్రీనివాస్ యాదవ్ (బీసీ)
పార్లమెంట్ అభ్యర్థులుగా ప్రకటించారు.

ఓబీసీ మోర్చా మండల కమిటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ బిజెపి మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి అధ్యర్యంలో ఓబీసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా కటికే రమేష్, ప్రదాన కార్యదర్శిగా పెట్టిగాడి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు చాకలి రమేష్, దొడ్లె సంగం ,మామిడి రాజేష్ ,జాదవ్ శ్రీనివాస్ రావు , జంగం ప్రవీన్ , కార్య దర్శులు , కొడగంటి శేఖర్, కోట్ల రమేష్, ఏమన్నగారీ నందురావు ,బాలకిషన్, కోశాధికారిగా జోగి ని ఎల్లన్న, కార్యవర్గ సభ్యులు, ఆకుల సాయి లు ,ఎర్రవాటి సంతోష్ ,జోగిని సతీష్ ,దార్వయి రాంప్రసాద్, ఆకుల శ్రీకాంత్, లస్కర్ ప్రశాంత్‌ల ఎన్నుకున్నారు, ఈకార్యక్రమంలో ప్రదాన కార్య దర్శులు అమృత భూంరావు ,మార మోహన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

బారాస రాష్ట్ర అధిష్టానానికి, నాయకులకు, ధన్యవాదాలు

మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి.

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ శాసనసభ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ ఇంచార్జి గా నన్ను నియమించిన బారాస పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి రామారావుకి, మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు. బాన్సువాడ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాలలో అండగా ఉంటున్న నాకు నియోజకవర్గ బారాస పార్టీ ఇంచార్జీగా నియామకంతో నా బాధ్యతలు మరింతగా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. మీ అందరి సహాయ, సహకారాల తో ఈ నూతన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తాను. నాపై నమ్మకంతో నియోజకవర్గ ఇంచార్జీ పదవిని అప్పగించారు. నిత్యం బారాస పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను. ఈ ప్రయాణంలో మీరందరూ నన్ను మీ కుటుంబ సభ్యునిగా ఎల్లప్పుడూ ఆదరించాలని కోరుకుంటూ..పోచారం భాస్కర్ రెడ్డి, బారాస పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్.మాజీ డిసిసిబి చైర్మన్ చైర్మన్ కోరారు.

ఘనంగా కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం 13వ వర్ధంతి సభ

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తిరుమలగిరి చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం 13వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి మాట్లాడారు. ప్రముఖ స్వాతంత్ర సమయోధుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, కల్లుగీత పరివారం జాతీయ అధ్యక్షుడిగా, రాష్ట్ర ప్రజా నాయకుడిగా కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం ప్రజలలో స్థిర స్థానం సంపాదించారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దున్నేవానికి భూమి గీసే వాడికే చెట్టు కావాలని నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా దొరలకు భూస్వాములకు జాగిర్దారులకు దేశ్ పాండేలకు వ్యతిరేకంగా పేద ప్రజల కోసం వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అని కొనియాడారు. నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టి 3000 గ్రామాల్లో ప్రజారాజ్యాన్ని ఏర్పాటు చేయటంలో కామ్రేడ్ ధర్మ బిక్షం పాత్ర ఎనలేనిదన్నారు. గీత కార్మికులకు చెట్టు పన్ను రద్దు ప్రమాదవశాత్తు చెట్టు మీద నుండి పడితే వారికి నష్టపరిహారం, కల్లు ను శీతల పానీయంగా గుర్తించాలని , వారికి ఇన్సూరెన్స్ కోసం, హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడన్నారు. భిక్షాటన చేసి హాస్టల్స్, స్కూల్ పెట్టి చదివించిన గొప్ప విద్యా దానం చేసిన నాయకుడు. చాలామంది పేదవాల కు ఉచితంగా చదువు చెప్పి వారిని వివిధ ఉద్యోగాలలో పెద్ద స్థాయిలో నిలిపిన గొప్ప చరిత్ర గల వ్యక్తి. అంతటి చరిత్ర గల వ్యక్తి మూడుసార్లు,ఎంపీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రజల్లో గెలిచి చట్టసభల్లో ప్రజా హక్కుల కోసం పోరాడి వారి సమస్యలను సాధించిన గొప్ప మహనీయుడు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్ , సామాజిక తెలంగాణ అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ప్రభు , ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఫయాజ్,జంబు రాష్ట్ర నాయకులు పత్తేపురం యాదగిరి, రామ్ గౌడ్ , సిపిఐ నాయకులు కనుక అశోక్ , ముత్యాల యాకస్వామి , బోండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఏకగ్రీవ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారిణి అలివేలు, అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికలో పురపాలక సంఘం ఒకటో వార్డు కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ పదవికి ప్రతి పాదించగా కౌన్సిలర్స్ ఎస్. సోమయ్య బలపరిచారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి అలివేలు వైస్ చైర్మన్ గా ఎన్ని కయిన మార్నేని వెంకన్న ను ప్రమాణ శ్రీకారం చేపించి ధ్రువీకరణ పత్రం అందజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిగిన ఈ ఎన్నికలో మహాబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ఛైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ నుండి 20, మంది, కాంగ్రెస్ నుండి 10, మంది, సిపిఎం నుండి, 2, ఇండిపెండెంట్ 2 కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలన పై అవగాహన ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె మంగళ వారం మండల కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలన పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించిన అనంతరం మండల ప్రాథమిక వైద్యాదికారి నాగరాజు మాట్లాడుతూ రెండు వారాల పాటు వరసగా దగు, జ్వరం రావడం, రాత్రి పూట చమటలు పట్టడం, ఆకలి లేక పోవడం , బరువు తగ్గిపోవటం వంటి లక్షణాల తో క్షయ వ్యాధిని గుర్తించాలని వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ కమలమ్మ, శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ నాగమణి, శ్రీదేవి ,సిబ్బంది జయశ్రీ రాణి, ఆశ కార్యకర్తలు డి లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రతలు పాటిద్దాం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్నందున వేసవి కాలంలో తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు వడదెబ్బకు" గురయ్యే అవకాశం కలదని ప్రజలందరూ తగిన జాగ్రతలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్.బి. కళావతి బాయి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

లక్షణాలు:

వేసవికాలంలో వడ దెబ్బకు గురైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండి పోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం (తగ్గడం), మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు గాని కనిపిస్తాయని పేర్కొన్నారు.

ప్రథమ చికిత్స:

వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలి, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి, ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి, సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను

సంప్రదించాలి. ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు.

జాగ్రత్తలు:

వడ దెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదు, తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలి, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలి, నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి, మత్తు పానీయాలు తీసుకోరాదు, ముఖ్యంగా ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల. పై బడిన వారు, అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును మరియు ఓఆర్ఎస్ ను త్రాగలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లక్షణాలు వుంటే దగ్గరలోని ఆశా కార్య కర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 12 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తదుపరి పని చేసుకొవాలని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు.

గమనిక:

ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయత్ లలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవు కావున అవసరం ఉన్నవారు ఉపయోగించుకోగలరని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధుల పై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

పాతర్లపాడు సంఘబంధాలలో వి. బి.కే లు చేస్తున్న అవినీతిపై విచారణ జరపాలి

సంఘ బంధాల బాడీలను మార్చి,కొత్త బాడీ లను ఎన్నుకోవాలి

జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావుకు వినతి పత్రం ఇచ్చిన సంఘ బంధం సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట కలెక్టరేట్.. ఆత్మకూరు (ఎస్)మండలం పాతర్లపాడు గ్రామంలో సంఘ బంధాలలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని పాతర్లపాడు సంఘ బంధం సభ్యులు పులి వినోద, బోలక పద్మ, భీమ గాని రాధమ్మ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటరావుకు వినతి పత్రం అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పాతర్ల పాడు గ్రామంలో విలేజ్ బుక్ కీపర్ (వి బి కే)లు గుంటూరు తిరుమలమ్మ, మద్దికుంట్ల రాధ, కొప్పుల మానసలు సంఘ బంధంలో విబికేలుగా పని చేస్తున్నారని గత10 సంవత్సరాల నుంచి వారు చెప్పిందే వేదంగా పనిచేస్తూ అమాయకులైన చదువురాని సంఘబంద సభ్యుల వద్ద బుక్కులు దగ్గర పెట్టుకొని వారి చేత సంతకాలు పెట్టించుకుంటున్నారని, పొదుపు తీసుకున్నారంటే పర్సంటేజ్ ల రూపంలో వాళ్లకు ఇవ్వాల్సిందే లేదంటే లోన్లు ఇవ్వమని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అర్హతలు లేకుండా వీళ్ళు వీబికేలుగా కొనసాగుతున్నారని, గ్రామంలో ఎంతోమంది కంప్యూటర్ నాలెడ్జి ఉన్న అర్హత కలిగిన వాళ్లు ఉన్నారని వీళ్ళనే ఎందుకు కొనసాగించాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరా లకోసారి నూతన బాడిని ఎన్నుకోవాలి నిబంధనలు ఉన్నప్పటికీ నిబంధనలను తుంగలో తొక్కి అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ,కార్యదర్శి ,వి బి కే లను అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించి వెంటనే నూతన బాడిన ఏర్పాటు చేయాలని అన్నారు. తాళ్ల సింగారం గ్రామంలో ఎస్ బి ఐ శాఖ వారిలో దాదాపు మూడు కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని వార్తాపత్రికల్లో వచ్చాయ న్నారు. మా గ్రామ సమభావన సంఘాలలో పొదుపు చేస్తున్న మహిళ సంఘాలు 77 ఉన్నాయి ఇవి అన్ని కలిసి 3 సంఘ బంధాలుగా ఆర్థిక లావాదేవీలు జరుపుతున్నారని తెలిపారు. ఎస్బిఐ అకౌంట్ లో లక్ష రూపాయలు జమైనాయి అందులో నుండి మా గ్రూప్ అధ్యక్షురాలు అకౌంట్ కు 49000 వేలు జమ అయినట్టు వచ్చినవని, మిగతా రూపాయలు ఎవరు కూడా జమ కాలేదు లక్ష రూపాయలు సంఘ బంధం వి బి కే గుంటూరు తిరుమలమ్మ మమ్మల్ని, బ్యాంకు వారిని మోసం చేసి ఆ రూపాయలను డ్రా చేసుకొని స్వప్రయోజనాల కోసం వాడుకుంటుందని ఈ విషయంపై బ్యాంకు మేనేజర్ ను సంప్రదించగా వి బి కే మీకు తెలియకుండా తీసుకున్నదని తేల్చి చెప్పగా మేము వీబికేను నిలదీయడంతో మమ్మల్ని ఇష్టం వచ్చినట్టు తిట్టినానా దుర్భాషలాడిందని తెలిపారు. ఈ ముగ్గురు వి బికే లు చేస్తున్న అవినీతిపై జిల్లా ఉన్నతాధికారి విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాద గాని శోభ, పబ్బతి గంగమ్మ ,యమ గాని లక్ష్మి, గుంటూరు లలిత గంగపురి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 27-03-2024

అక్రమార్జనకు తెరలేపిన తొర్రూరు ఎక్సైజ్ అధికారి...?

- సీజ్ చేసిన మద్యాన్ని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న వైనం!
- తొర్రూరు ఎక్సైజ్ అధికారికి పలుమార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో పలు అనుమానాలు!
- సీజ్ చేసిన మద్యాన్ని అమ్ముకోవడంలో చూపించిన శ్రద్ధ గుడుంబా, బెల్టు షాపులను అరికట్టడంలో లేదేం...?
- గుడుంబా, బెల్ట్ షాపులను అరికట్టాలని మహిళల వేడుకోలు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో అక్రమార్జనకు ఎక్సైజ్ అధికారి తెరలేపిన ఘటన చోటుచేసుకుంది. ఎన్నికల కోడ్ లో భాగంగా సీజ్ చేసి స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచిన మద్యాన్ని సోమవారం రాత్రి 7 గంటల సమయంలో తొర్రూరు ఎక్సైజ్ కార్యాలయం దగ్గర ఆటోను నిలిపి మద్యం కాటన్‌లను లోడ్ చేస్తుండగా కొందరు విలేకరులు పక్కనే ఉండి ఫోటోలు వీడియోలు తీసి.. ఎక్సైజ్ అధికారులు పట్టణ కేంద్రంలోని ఓ వైన్ షాపుకు తరలిస్తుండగా ఫోటోలు వీడియోలు తీసిన కొందరు ఆటోను వెంబడించగా.. పట్టణ కేంద్రంలోని ఓ వైన్ షాపు దగ్గర నిలిపి ఆ వైన్ షాపుకు మద్యాన్ని ఇస్తున్న క్రమంలో ఆ మద్యం షాపు ముందు మళ్ళీ వీడియోలు ఫోటోలు తీస్తుండగా ఆ మద్యం షాపు నిర్వాహకుడు మాకు ఈ మద్యానికి ఎలాంటి సంబంధం లేదు మాకు ఈమద్యం వద్దు అంటూ ఆటోను వెళ్లిపొమ్మనడం గమనార్హం. ఫోటోలు వీడియోలు తీసిన కొందరు విలేకరులు ఆ అధికారితో మాట్లాడి ఒప్పందం కుదుర్చుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి... ఎక్సైజ్ అధికారి మద్యాన్ని అమ్మి సొమ్ము చేసుకున్నట్లు ఇతర జర్నలిస్టులకు తెలియగా ఈ విషయంపై పలువురు జర్నలిస్టులు పలుమార్లు ఎక్సైజ్ అధికారికి ఫోన్ చేసినా కనీసం స్పందించకపోవడంతో విషయాన్ని సమాచార మాధ్యమాలలో ఫార్వర్డ్ చేసి ఉదయమే ఎక్సైజ్ కార్యాలయానికి వచ్చి పలుమార్లు ఎక్సైజ్ అధికారికి ఫోన్ చేసిన స్పందించకుండా కనీసం కార్యాలయానికి కూడా రాకుండా దాటవేత ధోరణి అవలంబించడంపై పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఈ విషయాలన్నీ స్థానిక వాట్సాప్ గ్రూపులలో చెక్కర్లు కొడుతుండగా... ఒక పత్రిక విలేఖరికి మాత్రమే డిస్పాచ్ చేస్తున్నట్లు వార్తను రాయించుకోవడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తోంది...! డిస్పాచ్ చేయడం కోసం ఒక ఎక్సైజ్ అధికారి సమయం కాని సమయంలో తీసుకువెళ్లి డిస్పాచ్ చేసే నిబంధనలు అంటూ ఉన్నాయా....? లేక ఇతర అధికారుల సమక్షంలో డిస్పాస్ చేసే నిబంధనలు ఉన్నాయో ఆ ఎక్సైజ్ అధికారికి తెలియదా అని పలువురు పలు రకాలుగా విమర్శిస్తున్నారు. ఎక్సైజ్ సీఐ భాస్కరరావు సెలవు మీద ఉండగా, హోలీ పండుగ అధునగా చూసుకొని, ఓ ఆటోలో రాత్రి 7 గంటల సమయంలో అమ్ముకోవాల్సిన అవసరమేమొచ్చిందని అనేకమంది అనేక రకాలుగా చర్చించుకుంటున్నారు.

తొర్రూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో తూతూ మంత్రంగా జరిగిన తనిఖీలలో పట్టుబడ్డ మద్యాన్ని సమయం కాని సమయంలో అమ్ముకోవడం పట్ల ఆంతర్యం ఏమిటని పలువురు పలు రకాలుగా విమర్శిస్తున్నారు. సీజ్ చేసిన మద్యాన్ని అమ్ముకోవడంలో చూపించిన శ్రద్ధ గుడుంబా మరియు బెల్ట్ షాపుల నియంత్రణలో ఎక్సైజ్ అధికారులు చూపించడం లేదు ఎందుకని పట్టణంలోని మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి తొర్రూరు ఎక్సైజ్ కార్యాలయం లోని అధికారులు ప్రవర్తిస్తున్న తీరు పట్ల సమగ్ర విచారణ జరిపించి తొర్రూరులో విచ్చలవిడిగా కొనసాగు తున్న గుడుంబా బెల్టు షాపులను నియంత్రించాలని పట్టణ కేంద్రంలోని మేధావులు యువకులు మహిళలు పలువురు డిమాండ్ చేస్తున్నారు.

గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు ముందస్తు జాగ్రత్తగా టీకాలను వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు డాక్టర్ రవి ప్రసాద్,డాక్టర్ కుమారస్వామి అన్నారు. మండలం లోని తిమ్మాపురం, కోడూరు గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పశువులను ఎండల నుండి కాపాడుకోవాలని పరిశుభ్రమైన నీటిని తాగించాలని మేతను అందించాలన్నారు. వారి వెంట డాక్టర్ అర్జున్,వి ఎల్ వో పద్మ,గోపాలమిత్ర సురేందర్,వెంకన్న సిబ్బంది ఉన్నారు.

భువనగిరి బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను కలసిన కురుమ సంఘం నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి గా కురుమ కులం నుండి అభ్యర్థిగా ప్రకటించబడ్డ క్యామ మల్లేష్ ను ఘట్టుప్పల కురుమ సంఘం నాయకులు కలిసి అభినందిలు తెలిపారు. వారు మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ విజయానికి మేమంతా అండగా ఉంటామని మద్దతు ప్రకటించారు. వారి విజయానికి బీసీ కులాలు అన్ని ఐక్యమై వారిని గెలిపించుకోవాలని శ్రీ బీరప్ప గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు కుండే సత్తయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి ఇడం కైలాసం మంగ వెంకటేష్, గుండె వెంకటేష్, కుండె బాలయ్య సత్తయ్య, మంగ సత్యనారాయణ, మందుల .అశోక్ శంకర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్ కోడ్‌లో గ్రామపంచాయతీ సంతను వేలం వేసిన పంచాయతీ సెక్రెటరీ భీమ్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి పట్టణంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామంలోని సంత వేలంపాటను వేయడం జరిగిందన్నారు. జిల్లా అధికారి డిపిఓఆర్ సురేష్ కుమార్ ఆదేశాల మేరకు వేలంపాటను ప్రారంభించారు. ఈ సంతకు పలు గ్రామాల మండలాల ప్రజలు వేలంపాటలో డిపాజిట్ చేసి పాటలో పాల్గొన్నారు. గత సంవత్సరం ఆరు లక్షల 50 వేలకు పాట పాడగా ఈ సంవత్సరం ఏడు లక్షల 50 వేలకు పాట రావడం జరిగింది. అందులో సొంత వేలం పాట వేయడానికి పాట పాడడానికి వచ్చిన సభ్యులందరూ గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా సంతకాలు చేసి సంత వేలంపాట అయినట్లుగా నిర్ధారణ చేసినారు. ఆ తదుపరి సాయంత్రం నాలుగు గంటలకు కొంతమంది గ్రామస్తులు జిల్లా అధికారులను సంత వేలంపాట ఎలక్షన్ కోడ్ లో ఎలా జరుగుతుందని అడగటంతో వేలంపాటను వాయిదా వేయడం జరిగిందని జిల్లా అధికారి తెలపడంతో పాటకు వచ్చిన పలు గ్రామాల ప్రజలు కంగుతినారు. పలు గ్రామాల ప్రజలు మాకు న్యాయం చేయాలని ఎలక్షన్ కోడ్ ఉండగా వేలంపాటను ఎలా పెట్టారు మా తుంగతుర్తి గ్రామంలో కూడా డప్పు చాటింగ్ చేయకుండా పేపర్ స్టేట్మెంట్ ఇవ్వకుండా వేలంపాటను వేయడం ఇది అన్యాయమని పలు గ్రామాల ప్రజలు గగోలు పెడుతున్నారు. ఎవరికి తెలవకుండా కొంతమంది వ్యక్తులతో ఈ మంతనాలు జరుపుకొని వేలంపాటను చేసినట్లుగా ప్రజలు దృవీకరిస్తున్నారు. తక్షణమే మండల జిల్లా అధికారులపై చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

పేద కుటుంబానికి బియ్యాన్ని అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ న్నాయణపురం మండల కేంద్రంలోని సర్వేల్ గ్రామానికి చెందిన యముడాల మహేష్,గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతు మరణించారు.వారి కుటుంబానికి 100,వంద కేజీల బియ్యం సహాయం చేసిన సర్వేల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నలపరాజు స్వామి,బిఆర్ఎస్ వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్, వేనుముల జగన్ రెడ్డి, నలపరాజు నర్సింహ, వీరామల్ల జంగయ్య గౌడ్, వర్ధం నాగార్జున, కట్టెల మల్లేష్, ఉడుగు పెంటయ్య, గుత్తా సీత రామ్ రెడ్డి, కొలను ప్రతాప్, సిలివేరు నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు కన్నుల పండుగగా కొనసాగిన శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

బాలాపూర్ చౌరస్తా ఆర్సిఐ రోడ్డులోని ఎస్ పి ఆర్ కన్వెన్షన్ హాల్లో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించే 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు రెండవ రోజు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక, రాజకీయ నాయకురాలు మాధవి లత,ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, ఇతర ప్రముఖులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దేశంలోని నలుమూలల నుండి ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక స్వాములతో సభా ప్రాంగణం శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకు నిర్వాహకులు పుష్పగుచ్చం అందజేసే శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆదివారం రోజు ప్రారంభమైన శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు నేటితో ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.దేశం నలుమూలల నుండి భారీ సంఖ్యలో స్వామీజీలు భక్తులు తరలిరావడంతో సభా ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

రైలు కింద పడి ఆత్మహత్యయత్నం

టైమ్స్ ఆఫ్ వార్త - అక్కన్నపేట మెదక్

మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో గల రైల్వే స్టేషన్ లో రైలు కింద పడి ఒక వ్యక్తి ఆత్మ హత్యాయత్నం చేసుకున్నాడు స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న కామారెడ్డి రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతి చెందిన వ్యక్తి మెదక్ మండలం నాగ పూర్ గ్రామానికి చెందిన మహేష్ అనే వ్యక్తిగా గుర్తించారు. కుటుం బ కల హాల నేపథ్యంలో అతడు ఆత్మహత్యా యత్నం చేసుకున్నాడని రైల్వే పోలీసులు తెలిపారు.

తుంగతుర్తి నియోజకవర్గంలో వెంటాడుతున్న త్రాగునీటి కష్టాలు

- బావుల్లో. బోరులో ఇంకిపోతున్న జలాలు
- భగీరథ నీరు కూడా లేకపోవడంతో నియోజకవర్గ ప్రజలకు ఇక్కట్లే

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలలో తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ పలు మండలాల్లో కూడా త్రాగునీటి సమస్య ఎద్దడిగా మారిందని పలు మండలాల్లోనే సర్వసభ్య సమావేశాలలో పలువురు ప్రజాప్రతినిధులు ప్రత్యేక అధికారులకు మండలంలోని ఎంపీపీల ద్వారా జెడ్పి చైర్మన్‌కు తెలియపరచడంతో వారు ప్రత్యేక శ్రద్ధలు వహించి ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలోని ఎంపీటీసీలు ప్రత్యేక అధికారుల ద్వారా పలు గ్రామాలలోని పంచాయతీ సెక్రెటరీ ద్వారా త్రాగునీటి సమస్య లేకుండా సాల్వ్ చేసుకోవాలని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు ప్రతి మండలంలోని అధికారులకు త్రాగునీటి సమస్యపై సమీక్ష సమావేశాలు చేపట్టి ప్రతి గ్రామంలోని ప్రజలకు త్రాగునీరు ఇచ్చి అందుకోవాలని పిలుపునిచ్చారు. అయినప్పటికీ గత కొన్ని సంవత్సరాల నుండి త్రాగునీటి కోసం వేల కోట్లు పెట్టినప్పటికీ మండలాలలో తాగునీటి కొరత ఇబ్బందులు ప్రజల కష్టాలు వేసవికాలంలోనే ఎక్కువగా ఎద్దడిగా ఉందని జిల్లా అధికారులు పదే పదే చెప్పినప్పటికీ మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకోక పోవడంతో వేసవికాలంలో ఎండలు విపరీతంగా పెరగడంతో జలషాలలోని నీరు ఇంకిపోవడంతో సాగునీరు రాకపోవడం కుంటలు చెరువులు నిండకపోవడంతో త్రాగునీటి సమస్యలు ఎదుటి గా ఉన్నాయని పలు మండలాల ప్రజలు ప్రజాప్రతినిధులు డబ్బులు పెడుతున్నారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి పలు మండలాల్లోనే ప్రజల దహర్థని తీర్చాలని కోరుతున్నారు.

ప్రజా సేవలో తరించిన ధన్యజీవి కామ్రేడ్ బొమ్మ గాని ధర్మబిక్షం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

పేద ప్రజల సమస్యల పరిష్కారమే తన జీవిత ధ్యేయంగా భావించి ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు కొనసాగించి ప్రజాసేవలో తరించిన ధన్యజీవి కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటయోధులు మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం 13వ వర్ధంతిని పురస్కరించుకొని అబ్దుల్లా పూర్మెట్ సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి కాలనీ సిపిఐ పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారి,ముత్యాల యాదిరెడ్డిలు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి ఇల్లు లేని నిరుపేదల కోసం వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన గొప్ప చరిత్ర ఆయనకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, కేతరాజు నరసింహ, అరుణ, వట్టి నవనీత, చిలుకూరి పుల్లయ్య, దాసరి నారాయణ, నిరంజన్, నారాయణరెడ్డి, దేవమ్మ, చందన, బాల్రెడ్డి, సుధాకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 27-03-2024

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మండల బీసీ సెల్ ప్రెసిడెంట్

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రెసిడెంట్ శివ యాదవ్ సీఎం ను క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సీఎం సూచించినట్టు శివ యాదవ్ పేర్కొన్నారు.

షాంపూ కోసం తల్లిని చంపిన కుమారుడు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

ఈ సంఘటన మెదక్ జిల్లా మండలం రాజు పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. షాంపూ కోసం కన్నతల్లిని ఇటుకతో కొట్టి హత్య చేసిన సంఘటన రాజు పల్లి లో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం గ్రామానికి చెందిన దేవమ్మ వయసు 58 తన కుమారుడు షాంపూ కోసం తల్లితో గొడవపడ్డాడు . క్షణికావేశంలో తల్లి నీటితో తలపై బలంగా కొట్టాడు ఈ దాడిలో తీవ్ర గాయాలైన మహిళ అక్కడికక్కడే మృతి చెందింది మెదక్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాల్యవివాహాన్ని అడ్డుకున్న స్థానిక తహసిల్దార్ రజిని

టైమ్స్ ఆఫ్ వార్త - రామంపేట మెదక్

మెదక్ జిల్లా రామయంపేట మండలంలోని ఒక గ్రామంలో అధికారులు బాల్యవివాహాన్ని అడ్డుకున్నారు 14 సంవత్సరాల బాలికకు వివాహం చేసేందుకు తల్లిదండ్రులు నిశ్చితార్థం చేసుకొని వారం రోజుల్లో పెళ్లి ఏర్పాట్లు చేసుకున్నారు స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్నఐ ఎస్ డి ఎస్ అధికారులు, తహసిల్దార్ రజినిగ్రామానికి వెళ్లి బాలికను అదుపులోకి తీసుకున్నారు వెంటనే బాలికనుబాల సదానందుకు తరలించారు ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ రజని మాట్లాడుతూ బాల్యవివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు సూచించారు

రామయంపేట మండలంలో రైతు నేస్తం..

టైమ్స్ ఆఫ్ వార్త - రామాయంపేట మెదక్

మెదక్ జిల్లా రామయంపేట మండల కేంద్రంలో నీ రైతు వేదిక ఆవరణలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్త కార్యక్రమంలో భాగం గా జయశంకర్ సార్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి శాస్త్రవేత్తలు సమగ్ర వ్యవసాయం,డ్రోన్ పరికరం ద్వారా స్ప్రే చేయడం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వ్యవసాయఅధికారి వసంత సుగుణ,మండల వ్యవసాయ అధికారి రాజు,నారాయణ రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలను నర్సరీలను ఆకస్మికంగా తనిఖీ

నిజాంపేట మండల ఎంపీడీవో రాజిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట్ మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని చల్మెడ గ్రామంలో మంగళవారం గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో రాజిరెడ్డి సందర్శించారు. గ్రామంలోని వాటర్ ట్యాంకులను పరిశీలించి ఎస్సీ కాలనీలో గల అంగన్వాడి కేంద్రాలతో పాటు నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకొని గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు.

భారత రాజ్యాంగాన్ని మార్చే బిజెపి కుట్రలను త్రిప్పికొట్టండి

- పార్లమెంటు ఎన్నికలలో బిజెపిని ఓడించండి..
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భారత రాజ్యాంగాన్ని మార్చాలనే బిజెపి చేస్తున్న కుట్రలను జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏఆర్ గార్డెన్ లో ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సి పి ఐఏం నాయకుల సమావేశంలో తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి ఆ స్థానంలో మనుధర్మాన్ని తిసోకొచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశ పెట్టడం కోసం బిజేపీ కృషి చేస్తుందని ఆయన విమర్శించారు. దేశవ్యాప్తంగా కుల, మత, ప్రాంతల మధ్య విద్వేషాలు సృష్టిస్తుందన్నారు. లౌకికవాదాన్ని మార్చేందుకు భారత రాజ్యాంగం అడ్డు తగులుతుందన్న నెపంతో, భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చడమే ధ్యేయంగా బిజెపి పనిచేస్తుందన్నారు.

ఇప్పటికే భారతీయ జనతా పార్టీ కుటిల రాజనీతితో దేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాలలో సిఏఏ,పౌరసత్వ రద్దు, జ్యోతిష్య శాస్త్రం అమలు,విద్యా కాషాయి కరణ, సీబీఐ, ఇన్కమ్ టాక్స్ లాంటి రాజ్యాంగ సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను భేదించి, లొంగదీ సుకోవడం, మేధావులను జైల్లో పెట్టడం లాంటి హేయమైన చర్యలను బలవంతంగా అమలు చేస్తుందని నిశితంగా విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత ఎన్నికల ముందు రైతులను రెట్టింపు ధనవంతులను చేస్తామని చెప్పిందన్నారు, నల్ల డబ్బు ను వెలికి తీసి దేశ ప్రజల ఖాతాల్లో ప్రతి ఒక్కరికి 15లక్షలు రూపాయలను జమ చేస్తామని హామీ ఇచ్చిందని కానీ నేటికీ బిజెపి అధికారంలోకి వచ్చాక అవినీతికి చట్టబద్ధత కలిగించింద న్నారు. ఎలెక్ట్రోల్ బాండ్స్ రూపంల్ 1600 వేలకోట్ల రూపా యల్లో 800 కోట్ల రూపాయలు బిజెపి ఖాతాలో చేరాయన్నారు ఈ ఎలెక్ట్రోల్ బాండ్స్ చట్ట విరుద్ధమైనవని సిపిఎం పోరాడిం దన్నారు సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడం వల్ల అవినీతి బయటికి వచ్చిందన్నారు. విద్యా రంగానికి కేంద్ర ప్రభుత్వం కేవలం 0,4% మాత్రమే నిధులు కేటాయించారని, విద్యను పూర్తిగా ప్రవేటికరణ చేశారన్నారు. ఆకలి శుచిలో మనదేశం 111 స్థానంలో ఉందన్నారు. లిక్కర్ కేసులో బిజెపికి ఆరవిందో ఫార్మా కంపెనీ అధినేత శరత్ చంద్రారెడ్డి ద్వారా 60 కోట్ల రూపాయల ముడుపులు ముట్టాయని విమర్శించారు. నాడు వ్యాపారస్తులు వేరు, రాజకీయ నాయకులు వేరుగా ఉండేవార ని, కానీ నేడు వ్యాపారస్థులే రాజకీయ నాయకులుగా మారార న్నారు. వేల కోట్ల రూపాయలు అధిపతులే పార్లమెంట్ ఎన్నిక ల్లో అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని, అధికార దర్పంతో వారు ఇంకా సంపాదించడానికి ప్రయత్నాలు చేస్తారన్నారు అందుకే నిరంతరం నిజాయితీగా నికరంగా ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జహంగీర్ ను ఈ ఎన్నికల్లో నిలబెట్టామని ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్,వీరయ్య,జూలకంటి రంగారెడ్డి లు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ సిపిఎం చేసిన పోరాటాలు తెలుసన్నారు సిపిఎం పోరాటాల ఫలితంగా పేదలకు భూములు,ఇండ్ల స్థలాలు సాధించిపెట్టారన్నారు నేడు ప్రజలు అనుభవిస్తురన్నారు నకిరేకల్, ఇబ్రహీంపట్నం, జనగామ, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గెలిచి ప్రజల కోసం పనిచేసారన్నారు భువనగిరి పార్లమెంట్ ఏర్పడిన 2009 ఎన్నికల నుండి సిపిఎం పోటీ చేస్తుందన్నారు ఈ పార్లమెంట్ పరిధిలో సిపిఎం అనేక ప్రజా పోరాటాలు నిర్వహించిందన్నారు ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జహంగీర్‌ను ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మీ, సిపిఎం ఎంపీ అభ్యర్థి ఎండి. జహంగీర్, రంగారెడ్డి, సూర్యాపేట, జనగామ, సిద్దిపేట,సిపిఎం జిల్లా కార్యదర్శులు కాడిగళ్ల భాస్కర్, మల్లు నాగార్జున రెడ్డి,మోకు కనకరెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య,కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ,ఫైళ్ల ఆశయ్య, ఎంవి రమణ,డబ్బికార్ మల్లేశం,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహ,మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం,దొనూరి నర్సిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఐరన్ రాళ్లతో షట్టర్లను పగలగొట్టే నలుగురు అంతర్ జిల్లా ఘరానా దొంగలు అరెస్ట్

సుమారు నాలుగు లక్షల సొత్తు స్వాధీనం

క్రిమినల్ కేసు నమోదు జ్యుడీషియల్ రిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

అంతర్ జిల్లాలకు చెందిన నలుగురు ఘరానా దొంగలను తుర్కపల్లి పోలీసులు నాటికియ లక్కీలో అరెస్ట్ చేసి వారి నుండి సుమారు నాలుగు లక్షల సొత్తును స్వాధీన పరుచుకున్నట్లు రాచకొండ భువనగిరి డిసిపి ఎం రాజేష్ చంద్ర తెలిపారు. మంగళవారం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు రోజుల క్రితం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి శివారులోని ఈసీఎల్ రోడ్డుపై ఉన్న శ్రీ దుర్గా వైన్స్ షట్టర్లను అర్ధరాత్రి పూట రాడ్లతో ఎత్తి వైన్ షాపులో చోరబడి షాపులో కలిగిఉన్న లక్షాధి రూపాయల డబ్బును దొంగిలించుకుని పోయారని తెలిపారు. ఈ చోరీ జరిగిన 48 గంటల్లోనే తుర్కపల్లి పోలీస్ వ్యూహాత్మకంగా వారిని అదుపులో తీసుకున్నారని డిసిపి తెలిపారు. ఈ అంతర్రాష్ట్ర ఘరానా

దొంగలను విచారణ జరపగా వీరందరూ వివిధ నేరాల కింద జైల్లో ఉన్న సందర్భంగా పరిచయమైనట్లు వారు వెల్లడించారని డిసిపి తెలిపారు. కామారెడ్డి జిల్లా పట్టణానికి చెందిన పెన్నోజి రవి అలియాస్ వడ్ల రవి (41), మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలం జాగులాపూర్ కు చెందిన బీరప్ప గారి హరీష్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం మూసిపల్లి చెందిన శాఖాపురం నవీన్ కుమార్, సిద్దిపేట గణేష్ నగర్ కాలనీకి చెందిన చిట్యాల నర్సింలు, వీరందరూ వీధి జిల్లాల్లో అనేక దొంగతనాలకు పాల్పడడమే గాక ఇటీవల బేల్ పై విడుదలయ్యారని డిసిపి వివరించారు. నిధితుడు పిన్నోజిరవి పై వివిధ జిల్లాలలో13 దొంగతనాల కేసులు, బీరప్ప గారి హరీష్ కుమార్ పై వివిధ ప్రాంతాలలో ఆరు క్రిమినల్ కేసులు, నామోదై ఉన్నాయని డిసిపి వివరించారు. ప్రముఖంగా వీరు మూసి ఉన్న వైన్ షాపులను ఎంచుకొని అర్ధరాత్రి పూట టార్గెట్ చేసి ఐరన్ రాడ్స్ లతో షట్టర్స్ లను లేపి అందులో చేరబడి దొంగతనాలు చేయడంలో నిపుణులని డిసిపి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో యాదాద్రి రాచకొండ అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ ఏసీపీ ఏ రమేష్ కుమార్ యాదగిరిగుట్ట సిఐ కొండలరావు హెడ్ కానిస్టేబుల్ జి శ్రీనివాస్ సత్యనారాయణ ప్రదీప్ కుమార్ పోలీస్ కానిస్టేబుల్స్ రవి నాయక్ శివ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డిసిసిబి చైర్మన్ మార్నేని

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

నందనం సొసైటీ డైరెక్టర్ బిర్రు పద్మ కుమారస్వామి, పంతిని మాజీ ఎంపీటీసీ ముంజ చేరాలు ల మామయ్య ఉప్పలయ్య వర్ధన్నపేట మండలం నల్లబెల్లిలో గ్రామంలో సోమవారం అకాల మరణం చెందారు. సమాచారం అందుకున్న డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఉప్పలయ్య పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. సొసైటీ డైరెక్టర్ పద్మ కుమారస్వామి, ఎంపీటీసీ ముంజ చేరాలు కుటుంబ సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ బిర్రు దేవేందర్, బాబు, డాక్టర్ రామన్న లను ఓదార్చి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ పరామర్శలో సెర్ప్ సీసీ గోలి కొమురయ్య, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బిర్రు మహేందర్ మాదిగ, బొక్కల నారాయణ, మిద్దెపాక రవీందర్, మాజీ సర్పంచులు ముత్యం దేవేంద్ర సంపత్, దుగ్యాల జ్యోతి మాధవరావు, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (27-03-24)fF_times of varha main (13-2).qxd 3/27/2024 5:04 AM Page 8

ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం.. మహిళా కాలుపై నుంచి బస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో ఒక మహిళా కాలు పైకి ఆర్టీసీ బస్సు టైర్ ఎక్కినా సంఘటన ఈరోజు ఉదయం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ లోని ప్రభుత్వ మాతా శిశు సంక్షేమ ఆస్పత్రి వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న తలారి సత్తవ్వ అనే మహిళ ఒక్కసారి అదుపు తప్పి కింద పడింది. దీంతో ఆమె కాలుపై నుంచి ఆర్టిసి బస్సు టైలరు కాళ్లపై నుంచి వెళ్లాయి స్థానికులు స్థానిక పోలీసులకు సమాచారం అందించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని తెలిపారు.

జిల్లా విద్యా శాఖ అధికారికి ప్రాతినిధ్యం చేసిన పి.అర్.టి.యు. జిల్లా శాఖ.

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

ఏప్రిల్ 3 నుండి మొదలయ్యే పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్ నుండి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, వికలాంగులకు , పదవీ విరమణకి మూడు సంవత్సరాలు లోపు ఉన్న వారికి మినహాయింపు ఇవ్వాలని జిల్లా విద్యా శాఖ అధికారి ఇ .సోమ శేఖర శర్మ కి ప్రాతినిధ్యం చేసిన పి.అర్.టి.యు. జిల్లా శాఖ.సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యా శాఖ అధికారి.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మోతుకూరి మధు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, రెబ్బా శ్రీనివాస్, టేకుమట్ల హుస్సేన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి.విజయ అమృత్ కుమార్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు కట్టా శేఖర్ పాల్గొన్నారు.

కమలం చెంతకు చేరే మొదటి వ్యక్తి రేవంతే..

మొదటి పేజీ తరువాయి)..

సీనియర్ నేత రావుల శ్రీధర్ రెడ్డికి మధ్య కొంత వాగ్వాదం చోటు చేసుకోవటం చర్చనీయాంశమైంది. సమావేశంలో పాల్గొన్న కేటీఆర్ మాట్లాడు తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా, సీఎం రేవంత్‌పైనా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇటీవలే పార్టీ మారి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై ఆయన అసహనం, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి ప్రస్తుతం చాలా విచిత్రంగా ఉందని అన్నారు. ఆ పార్టీ అగ్రనేత రాహుల్.. మోడీని చౌకీదార్ చోర్ అని అంటుంటే, రేవంత్ మాత్రం ప్రధానిని బడేభారు అంటూ సంబోధిస్తున్నారని గుర్తు చేశారు. ఆదానీ అనే వ్యక్తి మంచోడు కాదని రాహుల్ విమర్శిస్తుంటే.. రేవంత్ మాత్రం ఆయనతో ఒప్పందాలు చేసుకుంటున్నారని విమర్శించారు. ఇసుక దందా, రైస్ మిల్లర్లను బ్లాక్ మెయిల్ చేయటం, బిల్డర్లను, రియల్టర్లను బెదిరించటం లాంటి వార్తలను బయటకు పొక్కనీయకుండా కాంగ్రెస్ అడ్డుకుంటోందని ఆయన చెప్పారు. వాటి పేరు చెప్పి ఆ పార్టీ నేతలు డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. పురపాలక శాఖను పర్యవేక్షిస్తున్న సీఎం రేవంత్ మూడు నెలలుగా ఎందుకు భవనాలకు అనుమతులనివ్వటం లేదని ప్రశ్నించారు. ఇలాంటి వాటికి సమాధానం చెప్పకుండా పేగులు మేడలేసుకుంటా అంటూ ఆయన అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తి మనకు సీఎంగా ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలను అమలు చేయటానికి చేతగాని ముఖ్యమంత్రి అలాంటి అంశాలను పక్కదోవ పట్టించటానికి ఫోన్ ట్యాపింగులు, స్కాములు అంటూ పత్రికల్లో వార్తలు రాయించుకుంటున్నారని విమర్శించారు. 'ఎవరు ఏ తప్పు చేసినా ఉపేక్షించాల్సిన అవసరం లేదు. మీ చేతిలో అధికారం ఉంది. చర్యలు తీసుకోండి' అంటూ సీఎంకు సవాల్ విసిరారు.

దానం పచ్చి అవకాశవాది : కష్టకాలంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్ పచ్చి అవకాశవాదంటూ కేటీఆర్ విరుచుకుపడ్డారు. రాజకీయాల్లో సికింద్రాబాద్ అంటేనే పద్మారావు పేరు గుర్తుకొస్తుందని అన్నారు. 24 ఏండ్ల నుంచి పార్టీకి హైదరాబాద్‌లో ఆయన అండగా ఉంటూ వస్తున్నారని చెప్పారు. సికింద్రాబాద్ లోక్‌సభ నుంచి ఆయన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌ను వీడటం తప్పని దానం తెలుసుకునే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. ఆయన అధికారం కోసం ఆశపడి, తనకు ఓట్లేసిన ప్రజలను సైతం మోసం చేసి కాంగ్రెస్‌లోకి వెళ్లారని విమర్శించారు. గతంలో ఒక పార్టీని వీడి ఆసిఫ్‌నగర్ నుంచి పోటీ చేసి ఓటమిపాలైన విషయాన్ని దానం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రెండు పడవల ప్రయాణం ఎప్పుడు కూడా మంచిది కాదనే విషయాన్ని ఆయన అర్థం చేసుకోవాలని సూచించారు. దానంపై స్పీకర్‌కు ఇచ్చిన ఫిర్యాదుపై ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే పదవికి ఆయన్ను అనర్హుడిగా ప్రకటించాలంటూ కోరారు. ఈ విషయంలో అవసరమైతే సుప్రీంకోర్టు దాకానైనా వెళతామని అన్నారు. మూడు నెలల్లోగా ఖైరతాబాద్ ఉప ఎన్నిక వస్తుందనీ, కార్యకర్తలందరూ సిద్ధంగా ఉండి, పార్టీకి ద్రోహం చేసిన దానంకు బుద్ధి చెప్పాలని సూచించారు. గత ఐదేండ్ల నుంచి ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి తెలంగాణకు, సికింద్రాబాద్‌కు చేసిందేమీ లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆయనకు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. రాముడిని అడ్డం పెట్టుకుని బీజేపీ చేస్తున్న రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 'ఇప్పటిదాకా బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే.. అందుకే కవితను అరెస్టు చేయలేదంటూ కాంగ్రెస్ నేతలు చెప్పుకొచ్చారు, ఇప్పుడు ఆమెను అరెస్టు చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు ఏం చెబుతారు?' అంటూ ప్రశ్నించారు. బీజేపీ తమపైనా, తమ పార్టీపైనా పగబట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.

తుక్కుగూడ నుంచి శంఖారావం పూరిస్తాం

మొదటి పేజీ తరువాయి)..

వేల కిలోమీటర్లు నడిచారని తెలిపారు. పార్టీకి అండగా నిలబడి సోనియమ్మ నాయకత్వాన్ని బలపరచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో భారీ బహిరంగ సభ నిర్వహించి ఆరు గ్యారంటీలను ప్రకటించుకున్నామని గుర్తు చేశారు. ఏప్రిల్ 6 లేదా 7న మళ్లీ అక్కడే జాతీయస్థాయి గ్యారంటీలను ప్రకటించబోతున్నట్టు తెలిపారు. రంగారెడ్డి జిల్లా నుంచే దేశ రాజకీయాలకు శంఖారావం పూరించబోతున్నామని చెప్పారు. ఈ జనజాతర సభకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరవుతారని తెలిపారు. ఇదిలా వుండగా మిగతా ఎంపీ అభ్యర్థులను ఎంపిక చేసేందుకు బుధవారం సీఎం ఢిల్లీకి వెళ్లనున్నారు.

ఆలేరును రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

- ఆధునిక రాజకీయాలలో ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య కొత్తవరవడి
- లక్ష్యసాధన కోసం కష్టపడే నాయకుడే ప్రజల మన్ననలు పొందుతాడు
- బీర్ల ఐలయ్య ప్రజాపాలనలో వంద రోజులు..100 కోట్ల నిధులతో 118 గ్రామాలలో అభివృద్ధి పనులు
- బీసీ బిడ్డను ఆశీర్వదించారు..
- నాగరంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన
- 'ఆలేరు'ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా
- ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం కృషి చేశారే తప్ప, ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడక పోవడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు అనేక ఇబ్బం దులు గురవుతున్నారని ఆలయం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బిజినెస్ అడ్వైజరి కమిటీ సభ్యులు బీర్ ఐలయ్య నిశితంగా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ఆయన భువనగిరి దీప్తి సమావేశ మందిరంలో ఆలేరు నియోజకవర్గం ముఖ్య నాయకులు ఎనిమిది మండలాల విలేకరులతో ముఖాముఖి కార్యక్రమాన్ని వినూత్న తరహాలో చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనను ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో నియోజక వర్గం తన ఆశీర్వదించి ఎన్నుకున్నారన్నారు. తాను ఎన్నికైన నాటినుండి తన నియోజకవర్గంలోని తన నియోజకవర్గం లోని 185 గ్రామాలలో 118 గ్రామాల ప్రజలతో ముఖా ముఖిగా పాల్గొని వారి సమస్యలను తెలుసుకున్నానని, ఆ ప్రాంత అభివృద్ధి కోసం 100 కోట్ల ప్రభుత్వ నిధులతో అభివృద్ధిపరిచేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించాన న్నారు. పూర్వం రాజులు వారు పరిపాలించే రాజ్యంలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు వేగులను నియమిం చుకునే వారని. కానీ ఆధునిక యుగంలో పాత్రికేయులే ప్రభుత్వానికి కాళ్లు, చెవుల లాంటివారని వారు అందించే విలువైన సమాచారం ఆధారంగా అభివృద్ధి పనులు చేపట్టేం దుకు కార్య చరణ ప్రణాళికను రూపొందించుకుం టామని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లౌకికవాదంతో కులాలు మాతాలు, రాజకీయాలకతీతంగా ముం దుకు సాగుతూ పోతుందని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. రాష్ట్రంలోని ప్రభుత్వం గానీ, నియోజకవర్గాలలోని ప్రజాప్రతి నిధులు ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు ఇటు వంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం కింద రూ.11.39 కోట్ల నిధులతో పలు మండలా లలో సిసి రోడ్ల నిర్మాణం పనులు పూర్తి చేయించామని ఐలయ్య తెలిపారు. కొలనుపాక జైన్ మందిరం నుండి బచ్చన్నపేట వరకు డబుల్ లైన్ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిం దని వివరించారు. ఆలేరు పట్టణంలో 3.5 కోట్ల రూపా యలతో కొల్లపాక రైల్వే అండర్ బ్రిడ్జి పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. డి ఎం ఎఫ్ నిధుల ద్వారా ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిం దన్నారు. అంగన్వాడి కేంద్రాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, అవసరమన్నచోట సిసి రోడ్ల నిర్మాణం కోసం అన్నారు స్పెషల్ డెవలప్మెంట్ నుండి నియోజకవర్గంలోని వాళ్లు గ్రామాలలో మంచినీటి సరఫరా కోసం చేపడుతు న్నామన్నారు. రాజపేట రఘునాథపురం బసంతపూర్ గ్రామాలలోని గృహాల పై నుండి వెళ్లే హై టెన్షన్ విద్యుత్ వైర్ల మార్పిడి కోసం నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నానన్నారు. అంతేగాక చీకటిమామిడి వడపర్తి గ్రామాల మధ్య ఆర్ అండ్ బి డబుల్ రోడ్ నిర్మాణం కోసం 18 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని త్వరలో పనులను ప్రారంభిస్తామని తెలిపారు. జిల్లాకు మంజూరైన మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం స్థల సేకర చేయడం జరుగుతుందని వివరించారు. తాత్కాలికంగా భువనగిరి పట్టణంలోనే గతంలో కలెక్టరేట్ భవనంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు తాను కృషి చేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలో భూగర్భ జలాల అభివృద్ధి కోసం నిర్మించేందుకు కృషి చేస్తానని, హైదరాబాద్ సమీపంలోని బొమ్మలరామారం మండలంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు 20 కోట్ల హెచ్ ఎం డి ఎ నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపాను అని ఎమ్మెల్యే తెలిపారు. యాదగిరిగుట్ట లో గుడి నిర్మాణం సందర్భంగా షాపులు కోల్పోయిన 185 మందికి కొండ కింద షాపులు కట్టి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నామన్నారు. ఈ వినూత్న కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందెం సంజీవరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, మధుసూదన్ రెడ్డి, ఎంపీపీలో చీర శ్రీశైలం తండ మంగమ్మ, జెడ్ పిటిసి కొడతాల నరేంద్ర గుప్తా, గనమల అశోక్, శ్రీశైలం, బాలరాజ్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, ఏలూరి రాంరెడ్డి మహేందర్, వేద మండలాల పార్టీ అధ్యక్షులు, మండలాల పాత్రికేయులు, పాల్గొన్నారు

కడిగిన ముత్యంలా బయటకు వస్తా : కవిత

మొదటి పేజీ తరువాయి)..

విధించడంతో కవితను పోలీస్ వ్యాన్‌లో తీహార్ జైల్‌కు తరలించారు. మధ్యాహ్నం 1 గంటకు కోర్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. అనంతరం రౌస్ అవెన్యూలోని కోర్టు హాల్ నుంచి ఆమెను అదే బిల్డింగ్‌లోని లాకప్ రూంకు తరలించారు. తర్వాత ఈడీ అధికారులు కవితను పోలీసులకు అప్పగించారు. లాకప్ రూంలోనే వైద్య సిబ్బంది కవితకు బీపీ, షుగర్ లెవల్స్‌ను చెక్ చేశారు. దాదాపు నాలుగు గంటల తర్వాత సాయంత్రం 4:54కు ఆమెను పోలీస్ వ్యాన్‌లో జైల్‌కు తరలించారు. అయితే ఎలాంటి భద్రతా సమస్యలు ఎదురుకాకుండా తొలుత లాకప్ రూంలోకే పోలీస్ వ్యాన్‌ను తీసుకెళ్లారు. ఆమెను లోపలే వ్యాన్‌లోకి ఎక్కించుకొని నేరుగా జైల్‌కు తీసుకెళ్లారు. కాగా కవితను జైల్‌కు తరలించే వరకు ఆమె భర్త అనిల్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ ఇతర నేతలు, కవిత అభిమానులు లాకప్ రూం ముందే పడిగాపులు కాశారు.

ఈడీ ముందుకు శరణ్ : ఢిల్లీ లిక్కర్ స్కాంలో కొత్తగా తెరపైకి వచ్చిన కవిత మేనల్లుడు మేక శ్రీ శరణ్ మంగళవారం ఈడీ ముందు విచారణకు హాజరయ్యారు. ఇండో స్పిరిట్ కంపెనీకి సంబంధించి జరిగిన నగదు బదిలీ/ వినియోగం నేర ప్రక్రియలో మేక శరణ్ ఉన్నట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఈ నేర ప్రక్రియ సమాచారం శరణ్ దగ్గర ఉందని, ఆయన కేసు దర్యాప్తునకు సహకరించడంపై ఈడీ ఇటీవల కోర్టుకు తెలిపింది. కవిత తరపున సౌత్ గ్రూప్ నుంచి నగదు లావాదేవీలు/వినియోగం, బదిలీలు వంటి కీలక వ్యవహారాలన్నీ మేక కనుసన్నల్లో జరిగాయని ఆరోపించింది. ఈ నెల 15న కవిత ఇంట్లో నిర్వహించిన సోదాల టైంలో మేక శరణ్ ఫోన్‌ను సీజ్ చేశామని, అలాగే పీఎంఎల్ ఏ సెక్షన్ 17 ప్రకారం శని వారం (మార్చి 23) శరణ్ ఇంట్లో సోదాలు చేపట్టామని, ఆ తర్వాత విచారణకు హాజరుకావాలని రెండుసార్లు ఆదేశించినా ఆయన రాలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. అయితే తాజాగా ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో శరణ్ మంగళవారం ఈడీ ముందు విచారణకు హాజరయ్యారు. ఒకవైపు కవితను కోర్టులో ప్రొడ్యూస్ చేసిన ఈడీ అధికారులు మరోవైపు ఈడీ ప్రధాన కార్యాలయంలో శరణ్‌ను విచారించారు. ముఖ్యంగా లిక్కర్ స్కాంలో కవిత పాత్ర, ఆమె ఆదేశాలను సారంగా సాగిన నగదు బదిలీలు/వినియోగం, సమీర్ మహేంద్రుతో శరణ్ చేసిన సంబంధాలు వంటి అంశాలపై ఆరా తీసినట్లు తెలిసింది.

జైల్లో ఆభరణాలు ధరించేందుకు కవితకు అనుమతి

తీహార్ జైల్లో కవిత ఆభరణాలు ధరించేందుకు రౌస్ అవెన్యూ కోర్టు అనుమతించింది. మొత్తం 9 పేజీలతో కూడిన కవిత రిమాండ్ ఉత్తర్వులు సీబీఐ స్పెషల్ కోర్టు జారీ చేసింది. ఇందులో కవిత పెట్టుకున్న పలు విజ్ఞప్తులను కోర్టు పరిగణలోకి తీసుకుంది. ఆమె పెట్టుకున్న ఆరు విజ్ఞప్తులను అంగీకరిస్తూ రౌస్ అవెన్యూ సీబీఐ స్పెషల్ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా తీహార్ జైల్ సూపరింటెండెంట్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఇంటి భోజనం తీసుకునేందుకు పర్మిషన్ ఇచ్చింది. అలాగే కవిత పడుకోవడానికి మంచం, పరుపులు, చెప్పులు, బట్టలు, దుప్పట్లు, పుస్తకాలు స్వయంగా ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి మంజూరు చేసింది. వీటితో పాటు పెన్ను, పేపర్లు, ఆభరణాలు, మందులు తీసుకెళ్లేందుకు అనుమతినిచ్చింది. అయితే కస్టడీలో ఉన్నప్పుడు కవితకు చేసిన అన్ని వైద్య సంబంధిత వైద్య రికార్డ్‌లను ఆమె తరపు న్యాయవాదులకు అందజేయాలని ఈడీని ఆదేశించింది. కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్ పై ఏప్రిల్ 1 నాటికి సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది. మద్యం కేసులో ఇప్పటికే ఈడీ జప్తు చేసిన ఆస్తులను ఖరారు చేస్తూ.. అడ్జ్యూడికెటింగ్ అథారిటీ ఉత్తర్వులను సీల్డ్ కవర్‌లో కవిత న్యాయవాదులకు ఇవ్వాలని ఆదేశించింది. అయితే ఈడీ సీల్డ్ కవర్‌లో ఇచ్చిన ఈ రికార్డులను "కాన్ఫిడెన్షియల్" గానే ఉంచాలని కవిత న్యాయవాదులకు కోర్టు సూచించింది.

సాక్ష్యాలను తారుమారు చేసే ప్రమాదం

కవిత ప్రధాన కుట్రదారు, లబ్దిదారురాలని ఈడీ ఆరోపించింది. ఆమ్ ఆద్మీ పార్టీ అగ్రనేతలతో కలిసి లిక్కర్ స్కాం కు పాల్పడ్డారని పేర్కొంది. ఇందులో రూ. 100 కోట్లు హవాలా రూపంలో చేతులు మారాయని తెలిపింది. అందుకే ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్, సెక్షన్ 19 ప్రకారం ఈ నెల 15 న ఆమెను అరెస్ట్ చేసినట్లు వివరించింది. ఒకవేళ కవితను రిలీజ్ చేస్తే లిక్కర్ స్కాం దర్యాప్తునకు ఆటంకాలు సృష్టించవచ్చని ఈడీ ఆరోపించింది. కవిత అత్యంత ప్రభావశీలి అయినందున సాక్షులను ప్రభావితం చేయడంతో పాటు, సాక్ష్యాధారాలను తారుమారు చేసే ప్రమాదం ఉందని తెలిపింది. సాధారణ నేరాలతో పోల్చితే ఆర్థిక నేరాలు మరింత క్లిష్టతరంగా ఉంటాయని తెలిపింది. ఇందులో ప్రమేయం ఉన్న నేరస్థులు సమాజంలో చాలా ప్రభావవంతంగా ఉండి, నేరాలను జాగ్రత్తగా ప్రణాళికాబద్ధంగా చేస్తారని ఆరోపించింది. ఈ కేసులో మరింత సమాచారం సేకరించాల్సి ఉన్నందున ఆమెకు బెయిల్ నిరాకరించాలని కోరింది. ఈ స్కాంలో ఇంకా ఎవరెవరు భాగస్వామ్యుల్లో ఉన్నారో దర్యాప్తు చేయాల్సి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది.

ధర్మోరా చెరువులో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల ధర్మోరా గ్రామచెరువులో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైన సంఘటన వెలుగు చూసింది.మాక్లూర్ పోలీస్ స్టేషన్ ఎ ఎస్ ఐ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం పూర్తి వివరాలు ఇలాయు న్నాయి. ధర్మోరా చెరువులో 40 సంవత్సరాల మగ వ్యక్తి శవం నీటిలో పైకి తెలియాడుతుండడముతో గ్రామస్తులు పోలిస్ స్టేషన్ కు సమాచారం అందించారు. దీనితో మాక్లూర్ ఎ ఎస్ ఐ గంగాధర్ సిబ్బందితితో వెళ్లి చూడగా, మృతుడు ఎరుపురంగు నలుపు గీతలతో కూడిన ఫుల్ చేతులుకలిగిన షర్ట్. బ్లూ కలర్ నైట్ పైంట్, ధరించి యున్నాడు. మృతుని శావాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం. నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, ఆచూకీకై మాక్లూర్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు.

రక్షణతో కూడిన ఉత్పత్తే ప్రధాన లక్ష్యం

ప్రమాద రహిత ఉత్పత్తిని సాధించాలి

సింగరేణి ఏరియా రక్షణాధికారి రవీందర్

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడమే సింగరేణి యాజమాన్య ప్రధాన లక్ష్యమని, సింగరేణి ఉద్యోగులు, అధికారులు రక్షణతో, కలిసికట్టుగా పనిచేస్తూ, ప్రమాద రహిత ఉత్పత్తిని సాధించాలని ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్ సూచించారు. మంగళవారం ఏరియాలోని కేకే 5 గనిపై రక్షణ సమావేశం రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గని అధికారులతో కలిసి గనిలోని పని ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విధినిర్వహణలో విధిగా రక్షణ సూత్రాలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని తెలిపారు. ప్రమాదాలు లేని సింగరేణే లక్ష్యంగా పనిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, కార్మికులలో రక్షణ పై మరింత అవగాహన పెంచే కార్యక్రమాలకు యాజమాన్యం పూనుకుందన్నారు. పని స్థలాలను పక్కాగా పర్యవేక్షించుకోవాలని, గనిలో ప్రతి ఉద్యోగి ఏకాగ్రతతో విధులు నిర్వహించాలని సూచించారు. పరధ్యానంతో పనులు చేస్తే ప్రమాదాలు సంభవిస్తాయని, కార్మికుల ఆరోగ్యమే కంపెనీ శ్రీరామరక్ష అని తెలిపారు. ఇటీవల శ్రీరాంపూర్ ఏరియాలో జరిగిన వేరువేరు ప్రమాదాలలో ఒక కార్మికుడు మృతి చెందగా, మరో కార్మికుడు తన రెండు కాళ్లు కోల్పోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. గని లోపల హాలర్ డ్రైవర్, తాడు కమ్మర్ మేస్త్రీ సమన్వయంతో పని చేసుకోవాలని సూచించారు. ఇటీవల శ్రీరాంపూర్ లో తాడు మరమ్మతు చేసే పనులకు వెళ్లిన తాడు కమ్మర్ ఉద్యోగికి, హాలర్ డ్రైవర్ కు ఇరువురు నడుమ సమన్వయం లోపించడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు. ప్రమాద రహిత ఉత్పత్తే సింగరేణి యాజమాన్య ప్రధాన కర్తవ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ అల్లావుద్దీన్, గని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066